# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శనివారం 8 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## లక్కిరెడ్డిపల్లి మండలంలో జాయింట్ కలెక్టర్ పర్యటన



**లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలం లో ఈ క్రాప్ తనిఖీ లో భాగంగా కోనంపేట గ్రామంలోనీ మామిడి తోటలను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పరిశీలించారు రీ సర్వే సక్రమంగా నిర్వహించి ప్రతిరైతుకు సరైన హద్దులు చూపించాలని అలాగే రి సర్వేకి వెళ్ళేముందు ప్రతిరైతుకి మూడు రోజులు ముందుగానే నోటీసు లు జారిచేసి వారు కానీ వారి కుటుంబ సభ్యులు కాని అందుబాటు లో ఉండేలాగా చూసుకోవాలన్నారు లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనికి చేసి తహసీల్దార్ శ్రీనివాసులు సమక్షం లో వీఆర్వో ల ద్వారా పలు రకాల ఫైల్స్‌ను తెప్పించుకుని పరిశిలించి వీఆర్వోలు,సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి తగు సుచనలు చేసి వీలైనంత త్వరగా ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. లక్కిరెడ్డిపల్లి లోని ప్రజలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగ ఆయన సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ పర్యటనలో డూప్యూటి తహసీల్దార్ హరిప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ మరియు మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి , వీఆర్వోలు కృష్ణ హేమలత హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## నీరు -చెట్టు,,,తెలుగు తమ్ముళ్ల కన్నీరు

**-బాబు భరోసాతో ఆశగా ఎదురుచూపులు,,,**

**-8నెలలు గడచిన లభించని మోక్షం,,,**

**-మాట నిలబెట్టుకుంటే బయట పడతాం,,,**

**-తెలుగు తమ్ముళ్ళ ఆవేదనను అధిష్టానం అర్థం చేసుకోవాలని అంటూ వినతి,,,**




**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**2014 నుండి 2019 వరకు అధికారం లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం లో జరిగిన అన్ని పనులు కంటే నీరు చెట్టు కార్యక్రమంలో జరిగిన పనులు అటు ప్రభుత్వానికి ఇటు నాయకులకు మంచి చేసిందనే మాటలు జోరుగా వినిపించాయి.అయితే నీరు చెట్టు పనులు చేసిన వారి దగ్గరికి వెళ్లి ఇదే మాట అడిగితే మాత్రం తమ పరిస్థితిని వివరిస్తూ ఆగ్రహంతోపాటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు 2018 లో చేసిన వందల కోట్ల పనులకు బిల్లులే రాలేదని,2019 నుండి వైసిపి అధికారం లోకి రావడంతో అసలు నీరు చెట్టు ఊసే లేదని,తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక నెల లోపు బిల్లులు విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి 8 నెలలు అవుతున్నా అరకొర విదిలిస్తే ఎవరికి మేలు జరుగుతుందని పలువురు తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు.దాదాపు 7 సంవత్సరాలు క్రితం పనులకు ఇప్పటికీ బిల్లులు రాకపోతే చాల మంది అప్పుల దెబ్బకు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చంద్రన్న మా గోడు పట్టించుకో,,,**

చంద్రన్న మా గోడు పట్టించుకో అని తెలుగు తమ్ముళ్లు వేడుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన ఒక నెలలోపు నీరు చెట్టు బిల్లులు విడుదల చేస్తామని చెప్పడంతో ఎంతో ఆనందించామని, అయితే ప్రభుత్వం కనీసం 10 శాతం బిల్లులు కూడా విడుదల చేయకపోవడం, అసలు విడుదల చేసిన బిల్లుల్లో ఎవరికి న్యాయం

మిగతా 2లో




## పర్మిషన్ ఒకచోట... దోపిడీ మరోచోట

**-ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీ,,,-వంత పాడుతున్న నాయకులు,,,**

**-ఒంటిమిట్ట అనుమతితో సిద్ధవటం లో ఇసుక త్రవ్వకాలు,,,**

**-అధికారుల ఆదేశాలు బేఖాతర్ -చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు,,,**

**సిద్ధవటం,మేజర్ న్యూస్** అంతా నా ఇష్టం, ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా దోచుకుంటాం, అక్రమ రవాణా చేస్తాం అడిగేవాడు ఎవడు మా వెనుక బడా నాయకులు ఉన్నారు అంటూ ఇష్ట రాజ్యంగా ఇసుక అక్రమ రవాణాను సిద్ధవటం మండలంలో జోరుగా కొనసాగిస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలో అనుమతి తీసుకొని, అక్కడ మనుషులతో కాకుండా జెసిబి లతో ఇసుక తవ్వకాలు నిషేధం కాబట్టి అక్కడ తమ పప్పులు ఉడకకపోవడంతో, పొద్దు పోతే చాలు సిద్ధవటం మండలంలోని ఇసుక ప్రాంతాలలో జెసిబిలుతో అక్రమంగా ఇసుకను తవ్వి తీసుకుపోతున్నారు. మరి అర్ధరాత్రి కాకపోయినా కేవలం 7 గంటల ప్రాంతం లోనే ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే మరి సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. మరి అనుమతి లేని చోట ఎవరి ప్రోత్బలంతో ఇష్టా రాజ్యంగా దోచుకుని వెళు తున్నారో అర్థం కాని పరిస్థితి ఇలా తయారైంది. ఇప్పటికే సిద్ధవటం మండలంలో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఉన్నతాధికారులకు అనేకమార్లు ఫిర్యాదు అందించిన ఫిర్యాదు అందిన సమయంలో తప్ప మిగిలిన సమయాలలో అధికారులు




మిగతా 2లో

## టీటీడీకి మాయని మచ్చ



**-అన్నమాచార్య విగ్రహానికి భూసేకరణలో ఘోర అపరాధం**

**-టీటీడీ పేరిట రెవెన్యూ రికార్డు**

**-ఏపీఐఐసీ అమ్మినట్లు రిజిస్ట్రేషన్ రికార్డు**

**-రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి ఆధీనంలో స్థలాలు**

**- నడుస్తున్న కాలేజీలు, నూతన నిర్మాణాలు**

**-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు**

**-తేలు కుట్టిన దొంగలా టీటీడీ అధికారులు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

తాళ్లపాకను ఆధ్యాత్మిక నగరం(స్పిరిచ్యువల్ సిటీ)గా తీర్చిదిద్దాలని టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడంలో టీటీడీ అధికారులు ఘోర అపరాధం చేశారు. తాళ్లపాక చరిత్రలో టీటీడీకి మాయని మచ్చను పచ్చబొట్టులా పోశారు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం, థీం పార్కు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణలో స్వామి భక్తి గానీ, పాప భీతి గానీ లేకుండా గడ్డి తిని అన్నమయ్య సొంత గ్రామానికి తీరని అన్యాయం చేశారు. కేవలం అన్నమయ్య పుట్టిన ఆ గ్రామ అభివృద్ధి కోసమే ఈ ప్రాజెక్టు చేపట్టినప్పటికీ ఒకరిద్దరి స్వప్రయోజనాల కోసం వాటిని తీసుకెళ్లి మన్నూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని బోయినపల్లి వద్ద ఏర్పాటు చేశారు. కానీ రికార్డుల్లో ఎక్కడా మన్నూరు అని గానీ, బోయినపల్లి అని గానీ రాయలేదు. తాళ్లపాక గ్రామం, తాళ్లపాక రోడ్డు అనే రాశారు. ఎందుకంటే ఉన్నది ఉన్నట్టు రాస్తే వాళ్లు చేసేది నేరం అవుతుంది. బాధ్యులైన వారికి శిక్షలు పడతాయి. ప్రాజెక్టు తాళ్లపాకకు తరలిపోతుంది. ఈ మొత్తం వ్యవహారంలో టీటీడీ ఉద్యోగులకు అన్నమయ్యకన్నా ఆయన పేరిట విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా నడుపుతున్న ఒక రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగే ఎందుకని ఎక్కువయ్యాడో శ్రీమన్నారాయణుడికే తెలియాలి.

**రిటైర్డ్ ఉద్యోగి మూడు ముక్కలాట**

తాళ్లపాక ప్రాంతంలో భూబకాసుడిగా అపకీర్తి తెచ్చుకున్న ఒక రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి రెవెన్యూ, ఏపీఐఐసీ, టీటీడీలతో మూడు ముక్కలాట ఆడుతున్నాడు. తాను కబ్జా చేయాలనుకున్న భూమి రికార్డులు ఈ మూడింటికీ ముడిపడి ఉంటాయి. కానీ ఆ రికార్డులకు పొంతన ఉండదు. ఈ వ్యవహారం మొత్తం మయసభను తలపిస్తుంది. వేలు పెట్టినోళ్లు ఎవరైనా వారి పరిస్థితి మయసభలోకి వెళ్లలేక అవమానం పాలైన దుర్యోధనుడి లెక్కన తయారవుతుంది. అదెలాగో చూద్దాం. అన్నమయ్య విగ్రహం పెట్టింది 53, 54 సర్వే

మిగతా 2లో

# మిట్స్ ఎస్ఏసీ ఆధ్వర్యంలో కోడింగ్ క్లబ్ ప్రారంభం






**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ) వారి ఆధ్వర్యంలో కోడింగ్ క్లబ్ ను శుక్రవారం ప్రారంభించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కోడింగ్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వారి విద్యా మరియు వృత్తి అవకాశాలను విస్తృతం చేస్తూ,ప్రతి రంగంలోనూ వారి నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా చేయడానికి ఈక్లబ్ కృషిచేస్తుందన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో కోడింగ్ పరిజ్ఞానం యొక్క కీలక పాత్రఎంతైనా ఉందన్నారు.కోడింగ్ పరిజ్ఞానం అనేది ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్,డేటా సైన్స్ మరియు అంతకు మించిన రంగాలలో విజయానికి అవసరమైన ఆవిష్కరణ,సమస్య–పరిష్కార మరియు క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాల పునాదిగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమాలు అకడమిక్ నాలెడ్జ్ మరియు రియల్–వరల్డ్ అప్లికేషన్‌ల మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయన్నారు. విశ్లేషణాత్మక ఆలోచన అనేది కారణం–మరియు–ప్రభావ సంబంధాలను గుర్తించే సామర్థ్యం,నమూనాలను గుర్తించడానికి మరియు పరిష్కారాలను కనుగొనడానికి వాస్తవాలు మరియు డేటాను ఉపయోగించడం చాలా అవసరమన్నారు.కోడింగ్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కోమల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నేషనల్ లెవెల్ లో జరిగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లాంటి ఆవిష్కరణ మరియు ఆచరణాత్మక సమస్య–పరిష్కార సంస్కృతిని పెంపొందించడానికి కోడింగ్ క్లబ్ మంచి ప్లాటిఫార్మ్ లా ఉపయోగపడుతుందని,ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ కల్పనా,కోడింగ్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కోమల,రెడ్డి హేమంత,కో–ఆర్డినేటర్,స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన కె.ధనుంజయులు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె తహశీల్దార్ కె.ధనుంజయులు శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన అధికారులు, వీఆర్వోలతో సమావేశమై భూపరిపాలన, ఆదాయ శాఖ కార్యకలా పాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కె.ధనుంజయులు మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన,పారదర్శక సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.భూవివాదాల పరిష్కారం,రైతులకు పాసుపుస్తకాలు,1–బిలు సకాలంలో అందించడం,రెవెన్యూ శాఖ సేవల మెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ప్రజలు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మండల పరిధిలోని అర్హులకి అందించేందుకు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కె.ధనుంజయులుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా కామాక్షమ్మ విగ్రహప్రతిష్ఠ





**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని కనుములోపల్లె గ్రామ సమీపాన కామాక్షి దేవి ఆలయంలో శుక్రవారం కామాక్షి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో యంత్ర ప్రతిష్ట.విగ్రహ ప్రతిష్ట,. ప్రాణ ప్రతిష్ట,.ధ్వజస్తంభ ప్రతిష్ట కుంబాభిషేకం. పూర్ణాహుతి వంటి పూజలను నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి ధ్వజస్తంభం వద్ద కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్మిషన్ ఒకచోట... దోపిడీ మరోచోట

**(మొదటి పేజీ తరువాయి)** పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

**అప్పుడు వారే ఇప్పుడు వారే,,**

ఒంటిమిట్టలో ఇసుక రవాణా నాకు అనుమతి తీసుకుని సిద్ధవటంలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరా అంటే అప్పుడు వారే ఇప్పుడు వారే అనే మాటలు తెలుగు తమ్ముల నుండి వినిపిస్తున్నాయి. అంటే గతంలో వైసీపీలో ఉన్న వారే నేడు టిడిపిలోకి వచ్చి కొందరు నాయకులు అండదండలతో ఇలా వ్యవహరిస్తున్నారని, ఇలా వారే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కొందరు నాయకుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని సిద్ధవటం తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఎవరికి నచ్చినట్లు వారు ఎక్కడపడితే అక్కడ తవ్వుకుంటూ పోతే అధికారులు చర్యలు తీసుకోకపోతే సామాన్యులకు కూడా ఇదే చట్టం అమలవుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక రవాణా చేస్తున్న వారిపై గట్టి చర్యలు తీసుకొని నిబంధనలు మేర వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

# నీరు -చెట్టు,,,తెలుగు తమ్ముళ్ళ కన్నీరు

**(మొదటి పేజీ తరువాయి)**జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండడం, అలాగే భారీగా పెండింగ్ బిల్లులో ఉన్న కేవలం 50 కోట్లు విడుదల చేయడం పట్ల పలువురు వసంతృప్తి వ్యక్తం చేస్తూ మా గోడు పట్టించుకోని నీరు చెట్టు బిల్లులను పూర్తిస్థాయిలో అందిస్తే తమ జీవితాలలో భరోసా ఇచ్చిన వారవుతారని పలువురు వేడుకుంటున్నారు.



# టీటీడీ కి మాయని మచ్చ

**(మొదటి పేజీ తరువాయి)**నెంబర్లలో. మన్నూరు గ్రామ ఆర్ఎస్ఆర్ ప్రకారం 53లో మొత్తం భూమి 15.31 ఎకరాలు కటారు కొండమ్మతోపాటు మరో ముగ్గురి పేరుతో ఉంది. అలాగే 54లో మొత్తం 2.90 ఎకరాలు డేగా సుబ్బయ్య పేరుతో ఉంది. అంటే ప్రైవేటు ల్యాండ్ అన్నమాట. 54లోని భూమిపై క్రయవిక్రయాలు జరిగాయి. వారసులున్నారు, మా భూమి మా ప్రమేయం లేకుండా మీకెలా వస్తుందని వాళ్లు టీటీడీతో వ్యాజ్యం చేస్తున్నారు. కానీ 53వ సర్వే నెంబరులోని భూమికి క్రయవిక్రయాలు జరగలేదు. తాము వారసులమని ఎవరూ రాలేదు. టీటీడీని అడిగేవాళ్లు లేరు. రికార్డుల విషయానికొస్తే 54లోని విస్తీర్ణం అంతటికీ కొందరి వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లున్నాయి. కానీ 1బి, అడంగల్ ప్రకారం 54/1లోని 5 సెంట్లు టీటీడీది. 54/2లోని 2 ఎకరాలా 41 సెంట్లు ఏపీఐఐసీది. 54/3లోని 3 సెంట్లు రస్తా. 53 సర్వే నెంబర్ విషయానికొస్తే ఆర్ఎస్ఆర్ ప్రకారం దాని విస్తీర్ణం 15 ఎకరాలా 31 సెంట్లు. దీని యజమానులు రాసిచ్చినట్టు ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంటూ లేదు. కానీ 1బి, అడంగల్ ప్రకారం మొత్తం విస్తీర్ణం టీటీడీ(అన్నమయ్య పార్కు) పేరిట ఉంది. టీటీడీ మాత్రం అక్కడ తమకున్నది 7 ఎకరాలా 98 సెంట్లు మాత్రమేనని తన వెబ్ సైటులో పెట్టింది. ఆ ఆస్తి వాళ్లకెలా వచ్చిందో తెలిపే వివరాల లోతుల్లోకెళ్లి చూస్తే మాత్రం 5.35 ఎకరాలు మాత్రమే కలెక్టర్ టీటీడీకి కేటాయించినట్లు ఉంది. 2022 ఏప్రిల్ 21న ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ అటెస్టెడ్ చేసినట్లున్న 2017 డిసెంబర్ 25 ప్రొహిబిషన్ లిస్టులో మాత్రం ఇదే 53వ సర్వే నెంబర్లోని 21 ఎకరాలా 62 సెంట్లను నిషేధిత జాబితాలో ఉంచినట్లుంది.

**టీటీడీకి ఏపీఐఐసీ ఎలా ఇస్తుంది?**

ఒక భూమిపై ఏపీఐఐసీకి హక్కులు రావాలంటే ప్రభుత్వం దానిని సేకరించి ఇవ్వాలి. అలాంటిదేమీ లేకుండానే 53, 54 సర్వే నెంబర్లతోపాటు 52 సర్వే నెంబర్లోని సమస్త భూమి ఏపీఐఐసీకి ఎలా వచ్చింది. అదెలా టీటీడీకి ఇవ్వగలుతుంది. ఏమాత్రం పరిశీలన లేకుండా అప్పటి కలెక్టర్ ఎలా ఆ భూమిని టీటీడీకి బదలాయిస్తూ, బదులుగా మరోచోట వాళ్లకు భూమి కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇస్తారు. ఇప్పటికీ ఇంత చిన్న ప్రాథమిక విషయాన్ని పట్టించుకునే ఉన్నతాధికారే లేదు. ఈ విషయంలో వార్తా కథనాలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, అధికారపార్టీ నాయకులు ఎందరు ఎన్ని ఫిర్యాదులు ఎంత వివరంగా చేసినా అన్నీ బుట్టదాఖలే అవుతున్నాయి. ఇంత అరాచకం జరుగుతున్నా ప్రభుత్వం కూడా ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండటం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమకరం కాదు.

**టీటీడీకి ఎందుకీ కర్మ!**

ఆధ్యాత్మిక శిఖరమైన టీటీడీకి ఇన్ని అవకతవకలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చిందని తాళ్లపాకవాసులు, భక్తులు విస్మయం చెందుతున్నారు. తాళ్లపాక కోసం 2007లోనే టీటీడీ దాదాపు రూ.7కోట్లు కేటాయిస్తే టీటీడీ అధికారులు ఆ లక్ష్యాన్ని తుంగలో తొక్కడమే కాకుండా అందుకు కారణభూతుడైన వ్యక్తికి నిస్సిగ్గుగా సహకరించడం ఏంటో ఆ శ్రీనివాసుడికే తెలియాలి. అన్నమయ్య పార్కు భూమికి 2007లోనే అడ్వాన్స్ పొజీషన్ తీసుకున్న టీటీడీ దాన్ని ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. ఒకవేళ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఎవరితో చేయించుకోవాలి, లింకు డాక్యుమెంట్లు ఎక్కడి నుంచి తేవాలి, ఇంతకీ ఎన్ని ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి ప్రొసీడింగ్సులో ఉన్నట్లు 5.35 ఎకరాలా, వెబ్సైట్లో ఉన్నట్లు 7.98 ఎకరాలా, 1బి, అడంగల్లో ఉన్నట్టు 15.35 ఎకరాలా లాంటి అనుమానాలు ఉన్నట్టుంది. అయినా అన్నమయ్యను, తాళ్లపాకను, వేంకటేశ్వరస్వామిని, టీటీడీ ప్రతిష్టను ఫణంగా పెట్టి ఆ రిటైర్డ్ ఉద్యోగి కోసం నిస్సిగ్గుగా ఇన్నేళ్లపాటు నడుచుకున్న అధికారుల్లో ఏ ఒక్కరికీ ఆయన "తోడ్పాటు"తో రిజిస్ట్రేషన్ సులువుగా చేయించుకోవచ్చని అనిపించలేదా?

**ఇదంతా రిటైర్డ్ ఉద్యోగి కోసమే..!**

ఈ సిగ్గుమాలిన పనులన్నీ ఆ రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి కోసమేనని చెప్పడానికి ఏమాత్రం సందేహించాల్సిన పని లేదు. ఇఁదులో మిస్టరీ అసలే లేదు. ఎందుకంటే ఏపీఐఐసీ తమవని చెబుతున్న భూములన్నీ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో ఆయన ఖాతాలోకే చేరాయి. వాటిలో కొన్నింటిలో హాస్టల్, డిగ్రీ కాలేజీ, ఉద్యాన కళాశాల, కళ్యాణ మండపం లాంటి నిర్మాణాలున్నాయి. కొన్నింటిపై లోన్లు తెచ్చుకున్నాడు. భవిష్యత్ అవసరాల కోసం కొంత ఖాళీగా ఉంచుకున్నాడు. ఈ వ్యవహారంపై దుమారం రేగుతున్న సమయంలోనే ఉద్యాన కళాశాలను ప్రారంభించాడు. కళ్యాణ మండపం పనులను ఆచితూచి కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇటీవల కూడా ఆగిపోయిన ఆ పనులను కోటి రూపాయలు లంచం ఇచ్చి మరీ ప్రారంభించినట్లు సమాచారం.

# పీలేరు ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో విచారణ

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా జిల్లా, పీలేరు ఆయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ఏపీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ బ్రహ్మాజీ విచారణ చేపట్టారు. ఈ విచారణకు పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చేసిన ఫిర్యాదే కారణమైంది. ఇటీవల స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, పాఠశాలలో విద్యార్థినులకు కోడిగుడ్లు సరఫరా చేయడం లేదని ఆరోపించారు.ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని, జిల్లా కన్వీనర్ బ్రహ్మాజీ శుక్రవారం పాఠశాలను సందర్శించి, పరిస్థితులను పరిశీలించారు. విచారణలో, కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం వల్ల విద్యార్థినులకు కోడిగుడ్లు అందకపోవడం తేలింది. దీనిపై కన్వీనర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, కాంట్రాక్టర్‌ను వెంటనే మార్చాలని ఆదేశాలు జారీ చేశారు.అదనంగా, పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న భోజన ప్రమాణాలు, హాస్టల్ వసతులు, తరగతి గదుల నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాలను సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్య, వసతి, భోజనం తదితర విషయాల్లో ఏవైనా లోపాలు ఉంటే వాటిని తక్షణమే సరిచేసుకోవాల్సిందిగా పాఠశాల యాజమాన్యానికి సూచనలు ఇచ్చారు.తన విచారణ అనంతరం కన్వీనర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ,"పాఠశాల నిర్వహణ, విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు తృప్తికరంగా ఉన్నప్పటికీ, కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాడు. ఈ విషయాన్ని ముందుగానే తెలియజేయాల్సింది, కానీ ప్రిన్సిపల్ లోకేశ్వరి ఈ సమస్యను ముందుగా ఎందుకు తెలియజేయలేదో అర్థం కావడం లేదు" అని ప్రిన్సిపల్‌ను మందలించారు. కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్‌ను తక్షణమే మార్చాలని స్పష్టంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లోకేశ్వరి, బోధన, బోధనేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# కోటి మంది సభ్యత్వం కలిగిన తెలుగుదేశం పార్టీ

**రామాపురం మేజర్‌న్యూస్:** భారతదేశంలోనే కోటి మంది సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు మండలంలోని హసనాపురం పంచాయతీ గొల్లపల్లికు చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి గృహప్రవేశ వేడుకలకు శుక్రవారం ఆయన హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీల దీటుగా రెండు తెలుగు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతం లో కోటి మంది సభ్యుల సభ్యత్వంకలిగి కార్యకర్తల సంక్షేమం కోసం ఫండ్ ఏర్పాటుచేసి ఇన్సూరెన్స్ పాలసీ పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మన రాష్ట్ర మంత్రి లోకేష్‌బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు నియోజకవర్గంలో మారుమూల గ్రామాలలో సైతం సిమెంట్ రోడ్లు తాగునీటి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తూ అభివృద్ధిలో తన మార్కు తో మంత్రి తన సోదరుడు రాంప్రసాద్ రెడ్డి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నారన్నారు గొల్లపల్లిలో ఆయనకు గజ మాలతో హారతులతో మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గాలివీటి సురేంద్ర నాథ్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి పప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి సహదేవరెడ్డి మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళవాయి పల్లి పాఠశాల మాస పత్రిక ఆవిష్కరణ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం ,దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల విద్యా శాఖాధికారి చక్రధర్ రాజు మా బడిలో మేము అనే పాఠశాల ఈ మాస పత్రికను విద్యార్థుల కోలాహలం మధ్య ఘనంగా ఆవిష్కరించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన కొత్తపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు ఇలాంటి మాసపత్రికను ప్రచురించడం జిల్లాలో ఇదే మొదటిదని, ఇందుకు పాటు పడిన ఉపాధ్యాయులు రమణ కృషి,సహకరించిన విద్యార్థుల కృషి అభినందనీయమని అన్నారు.విద్యా శాఖ అధికారి చక్రధర్ మాట్లా డుతూ ఇలా ఒక ప్రాథమిక పాఠశాలకు ఒక మాస పత్రికను ప్రచురించడం ఒక వినూత్న ఆలోచన అని ఈ మాస పత్రికలోపిల్లలుచేసినవివిధ ప్రాజెక్టులు, గీసిన బొమ్మలు,రాసిన కథలు, కవితలు,ఫజిల్స్ ,పాఠశాలలో జరిగిన వివిధ అంశాలతో పిల్లలలో సృజనాత్మక ధోరణిని పెంచేలా ఉన్నా యని విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అన్నారు. ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ మనం పాఠశాలలో చేసే వినూత్న కార్యక్రమాలు ఇలా మాస పత్రిక రూపంలో ప్రచురించడం వల్ల ఎప్పటికి మరపురాని జ్ఞాపకాలుగా ఉంటాయని,మన పాఠశాల లోని వినూత్న కార్యక్రమాలు తల్లితండ్రులకు సులభంగా చేరువ అవుతాయని అన్నారు.

# దేశ కీర్తిప్రతిష్టలు పెంచిన మదనపల్లె క్రీడాకారుడు యూసఫ్

**– ఘనంగా సన్మానించిన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు**



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన యూసుఫ్ నేపాల్ దేశంలో జరిగిన 2వ ఏషియన్ చాంపియన్షిప్ షూటింగ్ బాల్ పోటీలలో భారత్ జట్టు తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం మదనపల్లి వాసులకు గర్వకారణమని జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, యువ నాయకులు హరిహరన్ పేర్కొన్నారు.గోల్డ్ మెడల్ సాధించి దేశ కీర్తిప్రతిష్టలను పెంచిన యూసఫ్ ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడారంగంలో మదనపల్లి యువత జాతీయస్థాయిలో రాణించడం శుభసూచికమన్నారు. యూసుఫ్ సాధించిన బంగారు పతకం మదనపల్లికి ఒక మధుర జ్ఞాపకమని అభివర్ణించారు.భవిష్యత్తులో యూసఫ్ మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం షూటింగ్ బాల్ కీర కారుడు యూసుఫ్ మాట్లాడుతూ ఈ విజయాన్ని సాధించడానికి అన్నివిధాలుగా ప్రోత్సాహాన్ని అందించిన శ్రీరామ రామాంజనేయులుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుడు ఉదయ్,అన్నమయ్య జిల్లా షూటింగ్ బాల్ సెక్రెటరీ గౌతమి నరేష్,పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని,సోమశేఖర్, సోను,సత్య,లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులను చేదించి పట్టుకున్న పోలీసులు



**నందలూరు మేజర్ న్యూస్:**
నందలూరు మండలలో అన్నమయ్య జిల్లా ఎస్.పి, ఆదేశాల మేరకు రాజంపేట సబ్ డివిజనల్ అధికారి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే రాజంపేట రూరల్ సి.ఐ. రమణ సూచనల మేరకు శుక్రవారం నందలూరు ఎస్.ఐ. వెంకటేశ్వర్లుకు రాబడిన ఖచ్చితమైన సమాచారం నందలూరు లోని కడప – తిరుపతి జాతీయ రహదారినీ అనుకుని ఉన్న మూత పడ్డ ఆల్విన్ కర్మాగారం వద్ద రాజంపేట రాం నగర్ కు చెందిన తల్లారి బాలకృష్ణ(40), కర్నూలు జిల్లా కృష్ణ గిరి మండలంకు చెందిన పుర్లగుంట రామాంజి నేయులు(34) అనే ఇద్దరు వ్యక్తులను తెల్లాటి సంచులతో సంచరిస్తూ ఉండగా అక్కడికి పోలీస్లు రావడం చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అప్పుడు ఎస్. ఐ. మరియు సిబ్బంది వారిని వెంబడించి పట్టుకోవడం జరిగింది అని తెలిపారు, వారి వద్ద 1.42 కే. జి. ల బరువు గల సుమారు రూపాయలు 99,000 గల మూడు వెండి కిరీటాల, రెండు వెండి పల్లాలు, మూడు వెండి దీపాలు, ఒక వెండి శతగోపము స్వాధీనం చేసుకోవడం జరిగింది అన్నారు. గత నెల 24 తేదీన నందలూరు మండలంలోని అడపూరు గ్రామం నందు గల మంచాలమ్మ ఆలయంలో దొంగలించిన వస్తువులుగాగుర్తించి ఆ ఇద్దరినీ సి. ఆర్.69/2024, యు/ఎస్ 331(4), 305 బి.ఎన్ఎస్. ( ఆలయాల దొంగతనం) ముద్దాయిలుగా పై కనపరిచిన ఇద్దరిపై అరెస్టుచేసి రిమాండ్‌కి పంపడం జరిగిందని ఏ.ఎస్.పి. మనోజ్ రామ్ నాథ్ హెగ్డే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ. సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజ గోపాల్, కానిస్టేబుల్ లు దర్బార్ భాష, రాఘవేంద్ర వర్మ, మహేంద్ర లు పాల్గొన్నారు.

# మంత్రివర్గ పేషీలోని దస్త్రాల పరిష్కారంలో అగ్రస్థానంలో ఎన్ ఎండి ఫరూక్

**రాజంపేట, మేజర్‌న్యూస్:**
ఆంధ్ర ప్రదేశ్ న్యాయ శాఖ మంత్రి మరియు మైనార్టీల సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్‌కు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గ. అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వము కట్టుబడి ఉన్నదని గుల్జార్ భాష తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలోని మసీదుల నిర్వహణకు ప్రతినెల 5000 వేల చొప్పున సాయం అందించేందుకు చర్యలు చేపట్టాలని మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్జుకు వెళ్లే యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థికసహాయంమంజూరుకు విధివిధానాలనుఖరారుచేయాలని సూచించారు. రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన ప్రణాళికల అమలుకు ఢిల్లీవెళ్లిఅక్కడిఅధికారులతో సమన్వయంచేసుకొనికేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు రాబట్టాలి అని ఆదేశించారు. గురుకులాల్లోఐఐటినీట్‌పోటీ పరీక్షలకు శిక్షణ పూర్తి అయిన పీఎంజేవీకే భవనాలకుసిబ్బందికేటాయింపు నైపుణ్యాలఅభివృద్ధి శిక్షణకు నంద్యాలలో సెంటర్‌ఆఫ్‌ఎక్సలెన్స్‌ఏర్పాటుకు చర్యలుతీసుకోవాలనిఆదేశించారు. ఈసందర్భంగాముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమఅభివృద్ధిశాఖమంత్రికి గుల్జార్ భాషధన్యవాదాలు తెలియజేశారు.



# సిమెంట్ రోడ్లను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తాం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో అవసరమైన ప్రతి ఒకచోట, అన్ని ప్రాంతాలలో సిమెంట్ రోడ్లను నిర్మిస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు.అభివృద్ధి పనులలో భాగంగా శుక్రవారం రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని పగడాల పల్లి లక్ష్మి ప్యారడైజ్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండు వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా విశాల్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్, విశాల్ రెడ్డి లకు గజ మాలతో స్వాగతం పలుకుతూ, శాలువాలతో ఘనంగా వారిని సన్మానించారు.

# కూడా చైర్మన్ రూపనందరెడ్డిని కలిసిన నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్ కిరణ్ , మారెళ్ళ మోహన



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** విజయవాడలోని ఏపీసెక్రటేరియట్‌లోకూడాచైర్మన్ తన ఛాంబర్‌లో ముక్క రూపానంద రెడ్డిని కలిసిన రైల్వే కోడూరు నేటి దినపత్రిక సూర్య ఇంచార్జి బైసాని కిరణ్ కుమార్ మరియు మారెళ్ళ మోహన్ తన వ్యక్తిగత సమస్య మీద ఆయనను కలవడం జరిగినది మీడియా వారికి తెలియజేయడం జరిగినది.

# పోలీస్ స్టేషను తనిఖీ చేసిన రూరల్ సీఐ



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషను శుక్రవారం రూరల్ సిఐ వరప్రసాద్ పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. గతంలో ఆయనకు ఫిర్యాదు చేసిన కేసులు పై సంబంధిత వ్యక్తులతో మాట్లాడి విచారించారు. మండల కేంద్రంలో ఒక స్థల విషయంలో ఆయన దృష్టికి రాక ఆ స్థలాన్ని పరిశీలించి ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసులు విషయంపై వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె రూరల్ సీఐగా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
మదనపల్లి రూరల్ సిఐగా సత్యనారాయణ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ముందుగా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ మదనపల్లి రూరల్ పరిధిలో నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్య తనిస్తామన్నారు. గతంలో మదనపల్లె తాలూకా సిఐగా పనిచేసిన అను భవం తనకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలు అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని,యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,డీఎస్పీ కొండయ్య నాయుడుల సహాయ,సహకారలతో,రూరల్ సర్కిల్ ఎస్.ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేస్తామనిస్పష్టంచేశారు.రూరల్‌సీఐగాబాధ్యతలుచేపట్టిన సత్యనారాయణకు ప్రజాప్రతి నిధులు, పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.




# ముగిసిన ఉద్యాన కళాశాల క్రీడలు

## ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన అనంతరాజుపేట విద్యార్థులు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు దాదాపు నాలుగు రోజులు పాటు వైభవంగా జరిగాయి. ముఖ్యంగా ఈ క్రీడలు అంతర్రాష్ట్ర ఉద్యాన కళాశాల క్రీడలు సందర్భంగా దాదాపు తొమ్మిది కళాశాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొనిన క్రీడలు శుక్రవారంతో ముగిసినట్లు కళాశాల చెందిన అసోసియేట్ డీన్ పిటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వి సీ గోపాల్ ముగింపు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థులకు షీల్డ్, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ పదకొండవ అంతర్ కళాశాల క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు శుక్రవారంతో ముగిసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో నాలుగు రోజులు పాటు తొమ్మిది కళాశాలలకు చెందిన 450 విద్యార్థుల పోటా పోటీగా క్రీడలలో పాల్గొన్నారు. ఈ పోటలలో అనంత రాజుపేట ఉద్యాన కళాశాల విద్యార్థులు అన్ని అంశాల్లో విజయకేతనం ఎగరవేశారు. సాంస్కృతిక ,సాహిత్య పోటీలలోను బాలుర బాలికల క్రీడా పోటీల్లోఓవరాల్ చాంపి యన్‌గా గెలిచారు. విద్యార్థులంతాక్రీడా పోటీలలో అద్భుతంగా పాల్గొని విశేష ప్రతిభను కనబరిచారు. ఈ పోట లను అద్భుతంగా నిర్వహించి అనంతరాజుపేట కళాశాల అధ్యాపకులు ఉద్యోగులు విద్యార్థులను అభినందించారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో డిఎస్ఏ డాక్టర్ సూర్యకుమారి, డిఈ డాక్టర్ గోవింద రాజులు, అసోసియేట్ డీన్ డాక్టర్‌పిటి శ్రీనివాస్, ఓఎస్ఏ సదరున్నీసా, సైంటిస్ట్ డాక్టర్ రూత్ లు ప్రసంగించారు. విద్యార్థులు అన్ని అంశాలలో చక్కటిప్రతిభనుచూసి పోటీలను రసవత్తరంగా మార్చారని వారు కొనియాడారు. అనంతరం వ్యక్తిత్వ పోటీల్లో జి దీపిక, వ్యాసరచనల్లో నజీనా, ఇంగ్లీష్‌వ్యాసరచనలోపద్మయోగ మల్లిక, వ్యక్తిత్వంలో పద్మజాహ్నవి, క్విజ్‌లో అనంత రాజుపేట స్పాట్ పెయింటింగ్ కిల్లష్, పోస్టల్ మేకింగ్‌లోవిద్యార్థులు బహుమతులను గెలుపొందారు. దేశభక్తి గ్రూప్ సాంగ్‌లో పులివెందులకు చెందినవిద్యార్థులుమొదటిబహుమతిని సాధించినట్లు వన్ యాక్ట్ ప్లే లో తాడిపత్రికి మొదటి బహుమతి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా పలు క్రీడలలోప్రతిభచూపినవిద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు.



# మినీ గోకులం ప్రారంభోత్సవం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండలంనడింపల్లిగ్రామంలోగ్రామస్తులఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ .విజయ శేఖర్ రెడ్డి ఆహ్వానితులయ్యాడు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, అధికార యంత్రాంగం, మండల స్థాయి టిడిపి నాయకులు ఆహ్వానం పలికారు. ముందుగా ఆయన రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన మినీ గోకులం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగాగ్రామస్తులుఏర్పాటుచేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా మినీ గోకులాలు ఏర్పాటు చేయడం శుభదాయకమని మూగజీవాలైన గోమాతలు రక్షణ పొందుటకు మినీ గోకులాలుఎంతోఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వాధికారులు ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో శివశంకర్ రెడ్డి, చింత గింజల. సుబ్రమణ్యం, దత్తాత్రేయులు, ముమ్మడి .మదన్మోహన్ రెడ్డి,నాగార్జున,పత్తి.కృష్ణ,తులసి.దిలీప్,మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బుల నివారణకు సలహాలు సూచనలు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శుక్రవారం గుండె జబ్బులపై సిద్ధవటం మండలంలోని స్టాఫ్ నర్స్ లకు ఏ ఎన్ ఎం లకు ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా



మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలుజీవించినంత కాలం క్వాలిటీగా బతకాలన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం అన్నారు గతంలో మాత శిశు మరణాలు తగ్గించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారని దీనితో మరణాల శాతంచాలావరకుతగ్గిందిఅన్నారుఅలాగే గుండె పోటు ఎక్కువగా రావడం మనుషులు చనిపోవడం జరుగుతుందన్నారు గుండెపోటు వచ్చిన గంటలోపే సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు తీసుకెళ్తే అక్కడ టెనెక్ ప్లస్ ఇంజక్షన్ వేయడం వల్ల ప్రాణా పాయం నుంచి నివారించవచ్చన్నారు ఈ ఇంజక్షన్ 45 వేల




రూపాయలు విలువ చేస్తుందని ప్రతి పీహెచ్ సి హాస్పిటల్లో అందుబాటులో ఉంటుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో డాక్టర్ మురళీమోహన్ డాక్టర్ శివాని డాక్టర్ జోష్ణ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ కావ్య, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# సమన్వయపద్ధతిలో పలు జీవనోపాదులు




**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలో సమన్వయ పద్ధతిలో పలు జీవనోపాదుల కల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా జీవనోపాధుల సమన్వయ అధికారు గంగార్జున తెలిపారు.శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ సభాభవనంలో జరిగిన మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వీరబల్లి,గాలివీడు మండలాల నుండి 300 వందల కుటుంబాలతో మొదటి విడతలో రెండు క్లస్టర్లను ఎన్నుకున్నారన్నారు. సీఆర్పీలతో 300 కుటుంబాల బేస్ లైన్ సర్వే పూర్తి చేసి, డిపిఆర్ ప్రభుత్వానికి పంపించామన్నారు.కుటుంబాల ప్రస్తుత జీవనోపాదులు,అవసర జీవనోపాదులను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోమండలవ్యవసాయఅధికారి స్వాతి,మండల పశు వైద్యాధికారినాగరాజు,మండలఉద్యానవనఅధికారివనిత,ప్రకృతి వ్యవ సాయ అధికారిఅపర్ణ,ఏరియాకోఆర్డినేటర్‌కొండాశ్రీనివాసులు రెడ్డి,ఏపి యం లు ఖాదర్‌వలి,రమేష్,సీసీగంగాధర్,రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

## – యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సూచన – కోటబడి పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పేదవిద్యార్థులకు సాయం చేయడంలో డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఆదర్శనీయమని హోప్ మున్సిపల్ హైస్కూల్ (కోటబడి)హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, ఉపాధ్యా యులు కొని యాడారు. కోటబడిలో విద్యాభ్యాసం చేసిన డాక్టర్ ఏఆర్.సురేష్ శుక్రవారం 10వ తరగతి విద్యార్థు లకు పరీక్ష సామాగ్రి అందించడం జరిగింది.ముఖ్య అతిథులుగా హోప్ మున్సిపల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులుహాజర య్యారు.ఈ సందర్భంగా 40 మందికి రైటింగ్ ప్యాడ్,జామెట్రీ బాక్స్,పెన్సిల్, యరైజార్,పెన్నులు యూత్ క్లబ్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ అందించడం జరిగింది.ఈ సంద ర్భంగా హెడ్ మాస్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏటా పరీక్ష సామాగ్రి వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సేవలు మరువలేనివని అన్నారు.ఈ సందర్భంగా హోప్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థి,కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో హోప్ మున్సిపల్ పాఠశాల పిల్లలు పదవ తరగతిలో పరీక్షలు బాగా రాసి పట్టణ మొదటి,రండవ ర్యాంకులు తీసుకురావాలని సూచిం చారు.తాను చదివే రోజుల్లో అను భవించిన కష్టం పేద విద్యార్థులు ఎదుర్కో రాదని,పదవ తరగతి విద్యార్థుల అందరూ ఇష్టపడి బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పరీక్ష సామగ్రి వితరణ చేసిన పూర్వ విద్యార్థి డాక్టర్ ఏ.ఆర్.సురేష్‌కు హైస్కూల్ హెడ్ మాస్టర్ విజయలక్ష్మి,ఉపాధ్యాయులుఅభినందనలు తెలిపారు.పరీక్షలు రాసే సమయంలో విద్యా సామాగ్రిని అందజేయడంఅభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయలు ఎం.ముని నాయక్, సి.కిరణ్‌కుమార్‌రెడ్డి,ఎస్.అబ్దుల్‌జబ్బర్, జి.శ్రీనప్ప, ఏ.బాల వరప్రసాద్, ఏ.మోహన్, జి.చంద్రశేఖర్, ఎస్.ఖాదర్ బాషా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మదనపల్లె తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన కె.ధనుంజయులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె తహాశీల్దార్ కె.ధనుంజయులు శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన అధికారులు,వీఆర్వోలతో సమావేశమై భూ పరిపాలన,ఆదాయ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కె.ధనుంజయులు మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూవివాదాల పరిష్కారం,రైతులకు పాసు పుస్తకాలు,1-బిలు సకాలంలో అందించడం,రెవెన్యూ శాఖ సేవల మెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ప్రజలు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మండల పరిధిలోని అర్హులకి అందించేందుకు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కె.ధనుంజయులుకు ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.




# షాది మహల్,ఖబరస్థాన్ నిర్మాణాలు పూర్తి చేసుకొనేందుకు ఎమ్మెల్యేకు ముస్లిం సోదరుల వినతులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని యలమంద క్రాస్‌లో షాది మహల్, ఖబరస్థాన్ ఆగిన నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు కల్పించాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ముస్లిం,మైనార్టీలు విన్నవించుకున్నారు.శుక్రవారం ఆయన యల్ల మంద క్రాస్‌లోని షాది మహల్, ఖబరస్థాన్ స్థలం పరిశీలించారు. 2013 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో షాది మహల్, ఖబరస్థాన్ నిర్మాణాలు చేపట్టామని 20 లక్షలు డబ్బు కూడా సాంక్షన్ చేశారని దాంతో పిల్లర్స్ వరకు పనులు చేపట్టామనిప్రభుత్వంమారినతర్వాత ఆగిపోయాయని ముస్లిం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు తెలియ జేయడంతో,దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి షాదీ మహల్ ఖబరస్తాన్ ల ఆగిన నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి అనుమతులు కల్పించడంతోపాటు, ఖబర్ స్థాన్ కొరకు కాంపౌండ్ వాల్ పనులు మొదలు పెట్టాలని అన్నారు. దాంతో ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఘనంగా శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ



కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, ముస్లిం మైనార్టీలు హనీఫ్, హబీబ్, షరీఫ్, అమీర్, హుస్సేన్ షంషీర్ కరీం,బోదేషా,ముస్తఫా,అల్లాబఖష్, పలువురు నాయకులుకార్యకర్తలునల్లారిఅభిమానులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తన నివాసం దగ్గరకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, ప్రజల నుండి వచ్చినటువంటి వినతులను స్వీకరించి పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపడతామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న హామీల అమలుకు చర్యలు చేపట్టలేదని, అధికారంలోకి వచ్చేందుకే అనేక వాగ్దానాలు ఇచ్చి, ఇప్పుడు హామీలు చేయలేకపోతున్నామని చెప్పడం సబబు కాదు అని, ప్రతి వైసిపి కార్యకర్త ఎవరు అధైర్పడకుండా ఉండాలని, వైసిపి పార్టీ ప్రతి నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటామని ,రాబోవు రోజుల్లో మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి ఒక్కరము కలిసి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## వేదాస్ పబ్లిక్ స్కూల్లో 15వ వార్షికోత్సవం - విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు

### ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్



వల్లూరు, మేజర్న్యూస్: విద్యార్థులు చిన్నప్పటినుంచి చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని వేదాస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్ అన్నారు, మండల పరిధిలోని వేదాస్ పబ్లిక్ స్కూల్లో పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కరస్పాండెంట్ దినేష్ కుమార్, వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, సమాజంలోని ప్రస్తుత సమస్యలపై అవగాహన కలిగించే విధంగా నాటికలు ప్రదర్శించగా మిగతా సాంస్కృతిక కార్యక్రమాలు వారిలో సృజనాత్మకతను చాటి చెప్పాయి, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని మంచి చదువుతోనే జ్ఞానవంతులు అయ్యి గొప్ప స్థాయికి ఎదగలరని తెలిపారు, అనంతరం కరస్పాండెంట్ దినేష్ కుమార్ మాట్లాడుతూ వేదాస్ పబ్లిక్ పాఠశాల ద్వారా విద్యార్థులు చదువులో గొప్పస్థాయికి ఎదుగుతున్నారంటే ఈ విజయానికి మా ఉపాధ్యాయుల కృషి ఎంతో ముఖ్యమైనది అని తెలిపారు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా మా అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి విజయాలను సాధించాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు, సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించిన విద్యార్థిని విద్యార్థులను నాటికల ద్వారా నేటి సమాజంలో జరుగుతున్న ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు, పిల్లలు ఎంతో గొప్పగా కార్యక్రమాల్లో పాల్గొనడం చూసిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# స్టేమీతో గుండెకు భరోసా : బద్వేల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ కమిటీ హెల్త్ సెంటర్ నందు తొట్టిగారిపల్లె,గోపవరం,పట్టణానికి ఆరోగ్య కేంద్రంలు సురేంద్ర నగర్,గాంధీనగర్,కోట వీధిలోఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బందికి శుక్రవారం గుండె జబ్బుల పైన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరగడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గుండె పోటు చికిత్సకు ప్రైవేట్ హాస్పిటల్కి వెళ్లి లక్షలు ఖర్చు చేసి అప్పులు పాలు అయ్యే బాధ నుండి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వము ప్రత్యేక చర్యలు చేపట్టింది గుండెనొప్పి చికిత్సకు అవసరమైన మందులను జిల్లాలోని అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాంతీయ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచారు, గుండెపోటు లక్షణాలున్న చాతి నొప్పి, ఎడమవైపు భుజము లాగడము ఆకస్మిక ఆయాసము, గుండె దడ,స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండావారు మొదట గంటలోపులే సమీపంలోని వైద్యశాలకు వెళ్లి అక్కడ వైద్యు ప్రాథమిక పరీక్షలు అయినా ఈసీజీ తీసి, గుండె యొక్క పనితనమును చూసి గుండెకు సంబంధించిన నొప్పి ఉన్నట్లయితే గుండె సంబంధించిన వ్యాధిగా గుర్తిస్తే 45 వేల రూపాయలు అయినా టేనెక్టివ్ ప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందజేసి ప్రాణాపాయం లేకుండా అందించనున్నారు, అందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో




ప్రభుత్వము గుండె వైద్య సేవలు మందులు వైద్య పరీక్షలు వసతులను ఇప్పటికే కల్పించినది అని ప్రజల్లో తీసుకొని పోయి అవగాహన కల్పించవలనని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ బద్వేల్ సూపర్నెట్ సుబ్బారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె.వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ సౌమ్య డాక్టర్ శ్రీకాంత్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొనడం అయినది

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## డిప్యూటీ డిఎంహెచ్ ఓ.శివప్రసాద్ రెడ్డి



ముదునూరు, మేజర్న్యూస్: ఈనెల 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మలమడుగు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ, కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన జమ్మలమడుగు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముద్దునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో, జిల్లా పరిషత్ హై స్కూల్ లలో, ఎయిడెడ్ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ నులిపురుగుల మాత్రలను మింగించాలని తెలిపారు. ప్రతి ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 10న నిర్వహించబోయే ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి హాజరు కావాలని ఎవ్వరూ గైర్హాజరు కాకూడదన్నారు. ఈ మాత్రల యొక్క అవసరాన్ని విద్యార్థులకు తెలియపరచి వారితో కచ్చితంగా మింగించాలని తెలిపారు. దీంతో విద్యార్థులు నులి పురుగుల నుండి రక్షణ పొందగలరని తెలిపినట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శోభకుమారి, రామారావు, వైద్య సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నట్లు వివరించారు.

# భూపేష్ రెడ్డికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

## టిడిపి నాయకుడు దాదా పీర్



జమ్మలమడుగు రూరల్, మెజర్న్యూస్: మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ కష్టాలకు నష్టాలకు తట్టుకొని నిలబడినటువంటి భూపేష్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధినేత సి ఎం చంద్రబాబు నాయుడు వెంటనే నామినేటెడ్ పదవి ఇచ్చి ఆయనకు సమన్యాయం చేయాలని దాదా పీర్ టిడిపి జమ్మలమడుగు టౌన్ యువ నాయకుడు పత్రిక ముఖంగా తెలియజేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు భూపేష్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటూ కష్టపడ్డారని తెలియజేశారు. కష్టపడినటువంటి ప్రతి నాయకుడి కష్టాన్ని గుర్తించి అధిష్టానం సముచిత న్యాయం కల్పిస్తుందని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# అధిక చార్జీలను వసూలు చేస్తున్న ఆధార్ కేంద్రంపై చర్యలు తీసుకోవాలి - హరిభాస్కర్ రెడ్డి బీజేపీ నాయకులు



ఖాజీపేట, మేజర్న్యూస్: మీసేవ కేంద్రాలు, ఆధార్ కేంద్రాల యందు ప్రభుత్వం ప్రతి పనికి నిర్ణయించిన మేరకే వినియోగదారుల నుండి చార్జీలను వసూలు చేయాలి. కానీ ఖాజీపేటలోని తాహసిల్దార్ వారి కార్యాలయం వద్దనున్న ఆధార్ కేంద్రం నందు అధిక మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని ఈ దోపిడీని ఆపి ఆధార్ కేంద్రం పై తగిన చర్యలు తీసుకోవాలని ఖాజీపేట బిజెపి నాయకులు మద్దూరి హరి భాస్కర్ రెడ్డి శుక్రవారం నాడు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు మద్దూరి హరి భాస్కర్ రెడ్డి గత నెల తన ఆధార్ కార్డులోని చిరునామా మార్పునకు ఖాజీపేట తహసిల్దార్ వారి కార్యాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం నందు సంప్రదించారు అక్కడి ఆధార్ కేంద్ర సిబ్బంది చిరునామా మార్పునకు 100 రూపాయలు వసూలు చేసి 50 రూపాయలకి రసీదును ఇచ్చారు. అలాగే హరి భాస్కర్ రెడ్డి భార్య విషయంలో కూడా చిరునామా మార్పునకు వంద రూపాయలు వసూలు చేసి 50 రూపాయలకు రసీదు ఇచ్చారు. పై దరఖాస్తు నిరాకరణ కు గురి అయినందువలన తిరిగి శుక్రవారం నాడు ఆధార్ కేంద్రముకు వెళ్లి దరఖాస్తు చేశారు. ఇరువురి ఆధార్ కార్డులోని చిరునామా మార్పునకు ఈసారి 240 వసూలు చేసి 100 రూపా యలకు రసీదును ఇచ్చారు. ఎందుకు ఇలా ఎక్కువ తీసుకుంటున్నారు అని అడగగా ప్రింటింగ్ చార్జీలు ఉంటాయి ఇప్పుడు చార్జీలు పెరిగాయి. అని అక్కడి సిబ్బంది తెలియజేశారు దీనితో హరి భాస్కర్ రెడ్డి తాహసిల్దారు వారిని కలిసి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము చార్జీలు వసూలు చేయాలని అలా కాకుండా అదనపు చార్జీలు వసూలు చేయడం అన్యాయమని ఈ ఆధార్ కేంద్రం నందు జరుగుతున్న ఈ వ్యవహారం పైన పూర్తి నివేదిక తెప్పించుకొని బాధితులకు సొమ్మును వాపసు చేసి ఆధార్ కేంద్ర నిర్వాహకుల పైన తగిన చర్యలు తీసుకొని జరుగుతున్న ఈ నిరంతర దోపిడీని అరికట్టించవలసిందిగా తాహసిల్దార్ గారిని కోరుతూ ఫిర్యాదు చేశారు.

# ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా హెల్మేంట్ పై అవగాహన ర్యాలీ

## డిఎస్పి మురళి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా యస్.పి.ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలతో, పులివెందుల డి.యస్.పి, బుక్కే మురళి, పులివెందుల టౌన్ సి.ఐ, నరసింహులు, రూరల్ సి.ఐ, వెంకట రమణ, ట్రాఫిక్ సి.ఐ, శ్రీ.హాజివలి, పులివెందుల యమ్.వి.ఐ, వెంకట ప్రసాద్, సబ్–డివిజన్, యస్.ఐ, పోలీస్ సిబ్బంది తోటి శుక్రవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పూలఅంగళ్ళ సర్కిల్ మీదుగా ఓల్డ్ ఆర్.టి.సి సర్కిల్ వరకు హెల్మెట్ ఉపయోగించుటపై బైకు అవగాహన ర్యాలీ నిర్వహించచడమైనది. ఈ సందర్భముగా డి.యస్.పి, సి.ఐలు, యం.వి.ఐ మాట్లాడుతూ బైకు రైడర్లు హెల్మేంట్ ధరించక పోవడమువలన, కారుడ్రైవర్లు సీట్ బెల్ట్ పెట్టుకోక పోవడము వల్ల ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేసారు. దేశములో ప్రతిరోజు 28 మంది చొప్పున రోడ్డు ప్రమాదంలో హేల్మేంట్ పెట్టక పోవడము వలన ప్రాణాన్ని కోల్పోతున్నారని తెలిపారు. మిగతా మరణాల కంటే, రోడ్డు ప్రమాదాలలో సంభవించిన మరణాలవల్ల వారి కుటుంబాలు పడే బాధలు వర్ణనాతీతమని తెలిపారు. కావున ప్రతిఒక బైకురైడర్ హెల్మేంట్ మరియు వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణించవలెనని కోరారు. చాలామంది తక్కువ దూరమేకదాఅని హెల్మెట్ ఉన్నా కూడా పెట్టుకోకుండా నిర్లక్ష్యము చేస్తుంటారని అలా చేయకుండా ఇంటినుండి బయటకు వెళితే హెల్మెట్ ధరించుట అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధముగా త్రిబుల్ రైడింగ్, మైనర్లు బైకులు నడుపుట, పరిమితికి మించి వాహనాలు నడుపుట, మధ్యము సేవించి వాహనాలు నడుపుటవంటి చట్టవ్యతిరేక పనులకు పూర్తిగా దూరముగా ఉండవలెనని హెచ్చరించారు. అదేవిధముగా ప్రజలు కూడా రోడ్డు క్రాస్ చేయు సమయములో ట్రాఫిక్ రూల్స్ పాటించవలెనని గుర్తు చేసారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ప్రజల్లో చైతన్యము నింపుతామని డి.యస్.పి తెలిపారు.

# ఆర్కే వ్యాలీలో యుపిఎస్సి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు





వేంపల్లి,మేజర్‌న్యూస్: విద్యార్థులకు యుపిఎస్సి పరీక్షలపై అవగా హన సదస్సును నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ రత్నకుమారిల పర్యవేక్షనలో ఈ సదస్సును నిర్వ హించారు. ఐఐటి బాంబేలో చదివి ఏడాదికి కోటి రూపాయలు వేతనం పొందిన ఫని వంశీనాథ్ తన ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష తో యుపిఎస్సికి సిద్ధమయ్యాడు. యూపీఎస్సీ 2014లో ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తి చేసాడన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యుపిఎస్సి ఔత్సాహకులకు మార్గదర్శకాలు, పలు సూచనలు అందించాడు అత్యంత అంకిత భావంతో చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు సాధించగలరని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి రత్నకుమారి ప్లేస్మెంట్ ఆఫీసర్ సుందర్ టీచింగ్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ లో 10 లక్షల చేప పిల్లలు విడుదల



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని మత్స్యకారుల కళ్ళల్లో ఆనందం చూడడమే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని ఆ దిశగా మా కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుపరుస్తుందని అందులో భాగంగానే నేడు బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 10 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని వీటి ద్వారా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులకు ఉపాధిని అందించేందుకు తోడ్పాటు ఇస్తుందని మత్స్యకారులు వీటిని సమృద్ధిగా పెంచుకొని వారి యొక్క ఆర్థిక ఉన్నతికి తోడ్పడే విధంగా ఈ పథకాలను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు స్థానిక మత్స్యకారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రిజర్వాయర్ ద్వారా ఎవరైతే స్థానికులు ఉన్నారో వారు మాత్రమే ఇక్కడ చేపలను పట్టుకోవడానికి అర్హులని అలా స్థానికులకు మాత్రమే లైసెన్సులను మంజూరు చేయాలని మత్స్య సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శాంతికి ఆదేశించారు, అలా స్థానికులు కాకుండా ఎవరైనా స్థానికేతరులు వచ్చి ఇక్కడ చేపలు పడితే ఉపేక్షించేది లేదని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ స్థానికంగా ఉండే మత్స్యకారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. ఇప్పుడు 10 లక్షల చేప పిల్లలను బ్రహ్మం సాగర్ రిజర్వాయర్లు వదలడం జరుగుతుందని తదుపరి టెండర్లను ఆహ్వానించి అనంతరం మరొక పది లక్షల చేప పిల్లలను ఈ రిజర్వాయర్ లో వదలడం జరుగుతుందని బ్రహ్మంగారిమఠంలో ఇంత పెద్ద రిజర్వాయర్ ఉండడం మనందరి అదృష్టమని ఇప్పటికే రిజర్వాయర్ లో 10 టిఎంసిలు నీటి సామర్థ్యం ఉందని మా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద స్థాయిలో నీటిని నింపగలిగామని ఆయన తెలిపారు. అనంతరం మత్స్యకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శాంతి మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన వారికి మళ్లీ రెన్యువల్ చేస్తామని గతంలో అప్లికేషన్ పెట్టుకున్న వాటిని పరిశీలించి లైసెన్సులు కల్పిస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డి,ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఏఓ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎస్.ఆర్. శ్రీనివాసులరెడ్డి ముడుమాల పోలిరెడ్డి, వెల్లటూరు సాంబశివరెడ్డి,బోలా శ్రీనివాసులు,మేకల సుధాకర్, నాగయ్య, పూటలా శివ,మత్స్యకారులు సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు పాల్గొన్నారు.

# హిందూ హైందవ ధర్మం కోసం మనందరం పోరాటం చెయ్యాలి



లింగాల, మేజర్‌న్యూస్ : హిందూ హైందవ ధర్మం కోసం మనందరం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని రాయలసీమ భాగవత మీడియా ఇంచార్జ్ యాగంటి బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం వెలిదండ్ల రామాలయంలో ఐదవ రోజు భావత పఠనం పాల్గొన్న ఆయన మాట్లాడారు. హిందూ సనాతన ధర్మం కోసం ప్రతి హిందువు, భారతీయుడు ముందుకు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. హిందూ ధార్మిక కార్యక్రమాలకు, భాగవత పఠనంకు వెళ్ళినప్పుడు ప్రతి భాగవత సభ్యుడు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా మెడలో వేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వాలపై పోరాటం సాధించి ప్రతి సభ్యునికి రూ. పదివేల పింఛన్ సాధించేలా, పుణ్యక్షేత్రాల్లో నేరుగా దర్శన కలిగించేలా దేవాదాయ శాఖతో చర్చిస్తున్నామని వెల్లడించారు. కాలా తీతమైనా సాధించి తీరుతామన్నారు. దేవరకోన హర హర మహా క్షేత్రం భాగవత పఠాన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో భాగవత సమాజ సంఘాలు మూడు ఉండగా నేడు బాలకృష్ణ రెడ్డి చొరవతో 12 సమాజ సంఘాలు, 5 వేళ మంది సభ్యులు ఏర్పడడం అభినందనీయమని చెప్పారు. భాగవత పఠనం ముగింపు సందర్భంగా వె లిదండ్లలో ఆదివారం నిర్వహించే కలశ పూజ, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ప్రతి హిందువు భావత పండితులకు ఆహ్వానమేనని వెల్లడించారు. గ్రామ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# ఉండెల సుబ్బారెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం తేరనామా పల్లి గ్రామానికి చెందిన ఉండలసుబ్బారెడ్డి (80) మరణించడంతో భార్య ఓబుళమ్మ, కుమారుడు లక్ష్మీ నారాయణ రెడ్డి, కుమార్తెలు లక్ష్మీ నారాయణమ్మ, సర్వేశ్వరి, చంద్రకళ, కోడలు గంగభవాని, అల్లుళ్ళ శివ శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహా రెడ్డి,మనవళ్ళు యశ్వంత్ రెడ్డి,జయంత్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం అనే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలని, కుటుంబంలోని వ్యక్తి లేదా బంధువులు సన్నిహితులు మరణించిన సమయంలో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు మనసు నిబ్బరం చేసుకుని నేత్రదానం చేసేందుకు 9866727534, 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఒక వ్యక్తి నుండి సేకరించి నేత్రాలు అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే పుణ్యకార్యం నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞాతాభినందనలు తెలిపారు.

# లింగాల ఎమ్మార్వో ఆఫీస్‌లో లంచం ఇవ్వకపోతే పనిచేయమన్న అధికారులు

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం లింగాల ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు ప్రజలకు ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా కూడా కనీసం 100 నుంచి 500 రూపాయలు డబ్బులు ఇవ్వకపోతే ఎటువంటి సర్టిఫికెట్ కానీ ఎటువంటి సంతకాలు కానీ ఎమ్మార్వో సీలు గాని వేయమంటున్న అధికారులు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలి అన్న వారికి డబ్బులు ఇవ్వాల్సిందే డబ్బులు ఇవ్వకపోతే రెండు రోజుల నుండి ఐదు రోజుల వరకు టైం పడుతుందని వారు ప్రజలను డిమాండ్ చేస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో పెద్ద వైరల్ అవుతుంది. పై అధికారులు ఎవరు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి ఈ లంచం అనే వ్యవస్థను లేకుండా చేయాలని లింగాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# శనగ రైతును ఆదుకోండి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రకృతి వైపరీత్యాల కారణంగా అన్ని విధాల నష్టపోయిన శనగ రైతును ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పులివెందుల ప్రాంతంలో దెబ్బతిన్న శనగ పంటను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగుకు వెచ్చించిన పెట్టుబడి, ఖర్చులు తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరవారు మాట్లాడుతూ గత ఏడాది రబీ సీజన్లో వాతావరణం అనుకూలించడంతో చాలామంది రైతులు ప్రధాన పంటగా పప్పు సెనగ సాగించారన్నారు. అయితే విత్తనం వేసినప్పటినుంచి పూత పిందె వేసే వరకు ఒకవైపు చిరుజల్లులు మరోవైపు మబ్బులు వెంటాడడంతో పంట తీవ్రంగా దెబ్బతినిందన్నారు. ఎకరాకు రెండు లేదా మూడు క్వింటాల సెనగలు తయారయ్యే అవకాశం ఉందన్నారు. ఈ లెక్కన బేరిజు వేసుకుంటే పంటకు వెచ్చించిన పెట్టుబడి ఏమాత్రం రైతులకు గిట్టుబాటు ధర లభించదని వారు వెల్లడించారు. ప్రస్తుతం పంట నూర్పిడి దశలో ఉందన్నారు. వాతావరణం అనుకూలించక తీవ్రంగా దెబ్బతిన్న శనగ రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. ఆ మేరకు దెబ్బతిన్న ప్రతి శనగ రైతుకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి, తదుపరి సాగుకు ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని వారు రైతుల పక్షాన కోరారు.

# నాగన్న మృతి విశ్వవిద్యాలయానికి తీరని లోటు

### సంతాప సభలో వైవీయూ వీసీ రిజిస్ట్రార్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల మహిళా వసతి ఉద్యోగి ఎస్. నాగన్న అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలియగానే నాగన్న సొంతూరైన మల్లాయపల్లెకు వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్, ఇన్చార్జీ రిజిస్ట్రార్ ఎస్. రఘునాథ రెడ్డి, సీఈ కెఎస్వీ కృష్ణారావు వెళ్లారు. నాగన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైవీయూ పరిపాలన భవనం ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించారు. ఎస్. నాగన్న చిత్ర పటానికి వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్, ఇన్చార్జీ రిజిస్ట్రార్, ఎస్. రఘునాథ రెడ్డి, ఆచార్యులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి సి, రిజిస్ట్రార్ మాట్లాడుతూ ముప్పై అయిదేళ్లుగా నాగన్న విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను కొనియాడారు. నాగన్న మృతికి సంతాప సూచకంగా రిజిస్ట్రార్ సెలవు ప్రకటించారు. బోధన బోధనేతర సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి, ఆయన ఆత్మ శాంతికి కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

# పదవ తరగతికి ప్రీ ఫైనల్ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 8 వ తేదీ నుండి ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తాని విద్యాశాఖాదికారి పేర్కొన్నారు. ఉదయం సైన్స్ మధ్యాహ్నం ఇంగ్లీషు, 9వ తేదీ ఉదయం హిందీ మధ్యాహ్నం తెలుగు సబ్జెక్టులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, ప్రత్యేక తరగతులు ఫస్ట్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించే విధంగా తగు పర్యవేక్షణ చేయవలసినదిగా మరియు ప్రత్యేక తరగ తులు ఫస్ట్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించే విధంగా తగు పర్యవేక్షణ చేయవలసిం దిగా ఉప విద్యాశాఖ అధికారులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. రెండవ శనివారము ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నరు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలన్నారు. దీనికి పూర్తిగా సంబంధిత పాఠశాల హెచ్ఎం, ఆ సబ్జెక్టు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి విద్యాశాఖ అధికారి తెలిపారు.

# సి పెట్ కోర్సుల్లో ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ సంస్థ సి.ఐ.పి.ఈ.టి (సి పెట్) విజయవాడ ద్వారా ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఎన్ ఎస్ ఎస్ హెచ్ స్కీమ్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తామని జాయింట్ డైరెక్టర్ మరియు హెడ్ డాక్టర్ సిహెచ్ శేఖర్ తెలిపారు. మిషన్ ఆపరేటర్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ శిక్షణను 5 నెలల పాటు ఉచితంగా భోజన వసతి తో పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ అనంతరం హైదరాబాద్, బెంగళూరు, అనంతపురం, హెూసూర్, చెన్నై ప్రాంతాలలో అనుబంధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పాస్ అయి కనీస వయస్సు 18 సంవత్సరములు గల ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు తమ ఒరిజినల్ విద్యాహరత కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆధార్ రేషన్ కార్డ్ బ్యాంక్ పాస్ పుస్తకము నాలుగు ఫోటోలతో సి పెట్ విజయవాడ కార్యాలయంలో ప్రతినిధి కె సుందర్ రావును 9398050255 సంప్రదించవచ్చు అని తెలిపారు.

# నూలి పురుగుల పోస్టర్లు విడుదల



వేంపల్లె, మేజర్‌న్యూస్: నూలి పురుగుల పోస్టర్లును ఎంపిడిఓ కుళాయమ్మ విడుదల చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నూలి పురుగుల పోస్టర్లు విడుదల కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో ఎంపిడిఓ కుళాయమ్మ పోస్టర్లును విడుదల చేసి వ్యాధులపై ఎక్కువగా ప్రచారం చేయాలని వైద్యులను కోరారు. నూలి పురుగుల నివారణకు కోసం అల్బెండాజోల్ మాత్రాలను ఉచితంగా పిల్లలకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 10 వ తేదిన నూలి పురుగుల మాత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోకి వెళ్లి అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అల్బెండాజోల్ మాత్రాలు వేసుకోవడం వలన కడుపులో ఉన్న పురుగులు చని పోవడం జరుగుతుందని చెప్పారు. కడుపులో నూలి పురుగుల ఉండడం వలన ఎక్కువగా చిన్న పిల్లలకు కడుపు నొప్పి రావడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తాళ్ళపల్లె వైద్యురాలు స్వాతి సాయి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనంలో సన్నబియ్యం నిర్ణయం హర్షణీయం

### ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు,సంక్షేమహాస్టళ్లు నందు అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకానికి నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేస్తామనే రాష్ట్రకేబినెట్ నిర్ణయం హర్షణీ యమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం రమణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్నభోజనంకు సంబంధించి ప్రాంతాలవారీగా మెనూ అమలు నిర్ణయం తీసుకోవడంతో పాటు, ప్రస్తుతం నాణ్యమైన పోషకవిలువలు గల సన్న బియ్యం సరఫరా చేస్తామనడం అభినందనీయమన్నారు. ఇందుకు కార కులైన విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అయితే చాలా తక్కువగా ఉన్న వంటఛార్జీలు,వంట ఏజన్సీల గౌరవవేతనం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుతం ఒక్కొక్క పిల్లవానికి ఒక రోజుకు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.5-88పై,యు.పి మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.8-57పై మాత్రమే వంట ఛార్జీలుగా చెల్లిస్తున్నారని,ప్రస్తుతం నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటు తున్న నేపథ్యంలో ఈ ఛార్జీలు ఏమాత్రం సరిపోవన్నారు.కనుక ఒక్కొక్క విద్యార్థికి ప్రాథమికపాఠశాలల వారికి రూ.10లు,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ15లు ఇచ్చినపుడు మాత్రమే కూరల నాణ్యత కూడా పెరుగుతుందన్నారు .అదే విధంగా వంట ఏజన్సీల గౌరవవేతనంగా ప్రస్తుతం నెలకు రూ3వేలు అంటే రోజుకు వంద రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని,దీనిని రూ.9వేలకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

# రహదారి భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్అండ్టు ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ యు.శ్రీనిత, ఎన్. శ్రీనివాసులు రెడ్డి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థినిలు భద్రతపై అవగాహన కల్పించడానికి నినాదాలు చేస్తూ రోడ్డుకు కుడి వైపున నడవాలి,రోడ్డు దాటే అందుకు పాదా చారులు క్రాసింగ్ ఉపయోగించాలి,రోడ్డు దాటే ముందు రెండు వైపులా చూడాలి,రోడ్డుపై ఆటలాడకూడదు,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలి,డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ వాడకూడదు,అధిక వేగం నివారించాలి, సీట్ బెల్ట్ ధరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.సి. బాలనారాయణ,డాక్టర్.కె.విజయలక్ష్మి, డాక్టర్ రాధిక, కరిష్మా, సువర్ణ, ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువుపెంపు

### ఎంపీడీవో భాస్కర్ బాబు



అట్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ రుణాలను అర్హులందరికీ అందజేయడానికి లబ్ధిదారుల నుండి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేసే యూనిట్ లకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 7వ తేదీ నుండి 12వ తేది వరకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచిందని మండలంలోని ప్రజలు అర్హులైన వారు స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోగలరని శుక్రవారం అట్లూరు మండల ఎంపీడీవో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు

# పొలంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించండి

### వ్యవసాయ అధికారి మ్యాగీ



చాపాడు మేజర్ న్యూస్ :వరి పొలంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని చాపాడు మండల వ్యవసాయ అధికారిని మ్యాగీ రైతులకు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని చియ్యపాడు గ్రామ పరిధిలోని వరి పొలాలను కడప కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో నేలలో ప్రధానంగా లవణ సాంద్రత ఎక్కువగా ఉందని దీనికోసం వరి పైరులో మురుగునీరు నిల్వ ఎక్కువగా ఉండకుండా బయటకు తీసివేయాలని తెలిపారు. అలాగే రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు, నీటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవడానికి 3%స్త్ర% కార్బోఫ్యురాన్ గుళికలు ఎకరాకు 10 కేజీలు లేదా కెల్డాన్ గుళికలు 8 కేజీల చొప్పున వాడాలని తెలిపారు. అలాగే చిలేటెడ్ జింక్ ను ఎకరాకు 200 గ్రాములు చొప్పున స్ప్రే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్. కే. అంకయ్య కుమార్, కేవీకే ప్రిన్సిపాల్, సైంటిస్టులు డాక్టర్, ఏ. వీరయ్య, డాక్టర్ టీ.భాగవతప్రియ, చాపాడు మండల వ్యవసాయ అధికారిని ఈ మ్యాగీ, చియ్యపాడు విఏఎం రాము మరియు రైతులు పాల్గొన్నారు,

# నేడు కడపలో అర్జున్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

## ఏప్రిల్ వరకు చికిత్సల్లో 50 శాతం రాయితీ : డాక్టర్ అవ్వారు అర్జున్ వెల్లడి





కడప, మేజర్‌న్యూస్ : నగరంలోని ఏడు రోడ్ల దగ్గర అవ్వారు జనరల్ ,మెటర్నిటీ హాస్పిటల్ నిర్వాహకులు, ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అవ్వారు అర్జున్ జిల్లా ప్రజలకు సుపరిచితులు. ఆయన సతీమణి, డాక్టర్ శిరీష రాటాల ప్రముఖ గైనకాలజిస్ట్‌గా పేరుగాంచారు.వ ంచి హస్తవాసి కల్గిన ఈ వైద్య దంపతులు జిల్లా ప్రజలకు నాణ్యమైన చికిత్సలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మెరుగైన వైద్యం మరింత చేరువ చేసేందుకు వీలుగా నూతన ఆసుపత్రి కి శ్రీకారం చుట్టారు. కడప నగరంలోని కోఆపరేటివ్ కాల నీలో అర్జున్ హాస్పిటల్ నూతన భవనాన్ని శనివారం ప్రారంభిస్తు న్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అర్జున్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.అవ్వారు అర్జున్ మీడియాతో మాట్లాడుతూ తమ ఆసు పత్రిని ఆదరించిన ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 8వ తేదీ శనివారం అర్జున్ హాస్పిటల్ నూతన భవనంలోకి మారుతుందని చెప్పారు. ఆధునిక సౌకర్యాలతో అర్జున్ హాస్పిటల్ ను ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ,జనరల్ సర్జరీ, డెర్మటాలజీ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే పీడియాట్రిక్, ఆర్థోపెడిక్స్, మోకాలి మార్పిడి, ఫిజియోథెరపీ విభాగాలు ఉన్నా యన్నారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక ధునిక ఐసియు, ఐసిసియులు ఉన్నాయన్నారు. డిజిటల్ ఎక్స్ రే, ఫార్మసీ, ల్యాబ్, స్పెషల్ రూమ్స్ సౌకర్యం కూడా ఉందన్నారు. జనరల్ మెడిసిన్ కు తాను, గైనకాలజీ విభాగానికి డాక్టర్ శిరీష రాటాల వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ జి. నరసింహమూర్తి హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎల్.ఆనంద్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సుష్మ, ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ ఎం.రసజ్ఞ చౌదరి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. నూతన ఆసుపత్రి ప్రారంభో త్సవం సందర్భంగా మూడు నెలల వరకు అన్ని చికిత్సల బిల్లులపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ నెల చివరి వరకు చికిత్సల్లో సగం బిల్లు మాత్రమే తీసుకుంటామని చెప్పారు. ఐసియులో ప్రత్యేక ఇంటెన్సివిస్టులు ఉంటారన్నారు అధునాతన లేజర్ సర్జరీలు అతి తక్కువ ఖర్చుతో చేస్తామన్నారు. గైనకాలజీ విభాగంలో రోగని ర్ధారణ, ఎండోస్కోపిక్ విధానాలు అనుసరిస్తున్నట్లు చెప్పారు. తుం టి,మోకాలి కీళ్ల మార్పిడి సర్జరీలు చేస్తామన్నారు. అపాయింట్మెంట్ కొరకు 6305800108, 8142188108 నెంబర్లను సంప్రదించా లని డా. అవ్వారు అర్జున్ వివరించారు.

# శ్రీకాంత్ రెడ్డికి రాజ్యాంగం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా...?

### నాడు బీసీలపై అక్రమ కేసులు పెట్టించి...నేడు బీసీలపై దాడులు అన్యాయం అని చెప్పడం విచిత్రంగా ఉంది
### మీడియా సమావేశంలో తెలుగు రాష్ట్రాల డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్




రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: గడికోట శ్రీకాంత్ రెడ్డి రాజ్యాంగం మీకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా బీసీలపై దాడులు చేయడం అన్యాయమని మీరు మాట్లాడడం విచిత్రంగా ఉంది గతంలో మీ ప్రభుత్వం హయాంలో బీసీలపై అక్రమ కేసులు పెట్టి మీరు వేధింపులకు గురి చేయలేదని ఉభయ తెలుగు రాష్ట్రాల డ్రైవర్ల అసోసి యేషన్ అధ్యక్షులు ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్ ప్రశ్నించారు.శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ ప్లెక్సీ వద్ద మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సమస్యలను ప్రశ్నించిన ఎంతోమంది బీసీలపై దాడులు చేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని ఆరోపించారు.ఇందులో భాగంగానే నందకం సుబ్బయ్యను అన్యాయంగా పొట్టను పెట్టుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేగాక 2020 సంవత్సరంలో రాయచోటి పట్టణంలో కళాశాల సమస్య పైన ప్రశ్నించినందుకు సిద్ధార్థ గౌడ్ అనే నాపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేశా రని చెప్పారు. 2020 నుండి 2024 ఎన్నికల వరకు నాపై రాయచోటి సుండుపల్లె రాజంపేట నందలూరు ప్రాంతాలలో ఇటు గడికోట శ్రీకాంత్ రెడ్డి,అటు మేడా మల్లికార్జున్ రెడ్డి లు సుమారు పదికి పైగా అక్రమ కేసులు బనాయించి బీసీ బిడ్డను నేను చూడకుండా ఇబ్బందులకు గురి చేశా రని ఆరోపించారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని కల్లబొల్లి మాటలు చెప్పే మీరు ఇలా అక్రమ కేసులు పెట్టించడం ఏ రాజ్యాంగంలో రాసి ఉం దో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.అప్పుడు గుర్తుకురాని రాజ్యాంగం వైసీపీ నేతలపై వారి వ్యక్తిగత సమస్యల కారణంగా జరిగిన దాడులపై గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పందిస్తూ ఈ ప్రభుత్వంలో రాజ్యాంగ విలు వలు ఉన్నాయా అని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై ఎన్నో రకాలుగా అవినీతి, అక్రమాలకు, దౌర్జన్యాలకు,దాడులకు పాల్పడిన మీరు నేడు కూటమి ప్రభుత్వంపై, బీసీల సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదన్నారు.అన్యాయంగా నాపై అక్రమ కేసులు బనాయించిన మిమ్మల్ని భవిష్యత్తులో వదిలే ప్రసక్తే లేదని సిద్ధార్థ గౌడ్ హెచ్చరించారు.

# వైద్య సిబ్బంది,ఆశాలకు గుండె జబ్బుల పై అవగాహన



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి,ఆశ కార్యకర్తలకు సామాజిక ఆరోగ్య కేంద్ర ముఖ్య వైద్యులు డాక్టర్.సాగరి కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం గుండె జబ్బుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాగరి కుమారి మాట్లాడుతూ ఎవరికైనా గుండెపోటు వచ్చే ముందు గుండె దడ దడగా ఉండడం,చాతిలో నొప్పి,ఎడమ భుజం లాగడం,స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తిని గంటలోపు ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం డాక్టర్ హరీష్ మాట్లాడుతూ గుండె జబ్బులకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా యాంజియో ప్లాస్టు,బైపాస్ సర్జరీలు చేస్తారని సూచించారు.గుండెపోటు చికిత్సకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలయ్య బాధ లేకుండా విముక్తి కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని గుండెపోటు లక్షణాలున్న వారు మొదటి గంటలోనే సమీపంలోని వైద్యశాలకు వెళ్లాలన్నారు. సదరు వ్యక్తికి వైద్యులు ప్రాథమిక పరీక్షలు చేసిన అనంతరం గుండె సంబంధిత వ్యాధిగా గుర్తిస్తే 45 వేల రూపా యలు విలువైన స్టెమి ఇంజక్షను ఉచితంగా అందజేసి ప్రాణాపాయం లేకుండా చికిత్స అందిస్తారన్నారు.ఇటువంటి విలువైన స్టేమీ ఇంజక్షన్ ను సామాజిక ఆరోగ్య కేంద్రంలో,ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రభుత్వం తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు.అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ గుండెపోటు గురైన వ్యక్తిని త్వరగా 108 కి కాల్ చేసి సమాచారం అందించి సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడవచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహారం ఇవ్వకపోతే ఆందోళన తప్పదు

### నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల పరిధిలో ఉన్న టి.చౌదరి వారి పల్లి గ్రామంలో నకిలీ విత్తన వడ్లు తో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని నాణ్యతలేని విత్తన వడ్లు అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బీ.దస్తగిరి రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు తెలిపారు శుక్రవారం చౌదరి వారి పల్లె గ్రామంలో వరి పంట నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 200 ఎకరాలు రైతులు నాణ్యతలేని వడ్లు తో నష్టపోయారని నాటిన 20 రోజులకే వరి పంట వెన్ను దశకు వచ్చిందని తద్వారా రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతారని వారు అన్నారు.ఒక ఎకరా వరి నాటడానికి సుమారు 30 వేలు ఖర్చు వస్తున్నదని తెలిపారు.పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సైంటిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వారు కోరారు నాణ్యత లేని విత్తన వడ్లు అమ్మిన కాజీపేట చెందిన పుత్త ట్రేడర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా జిల్లా ఉన్నతాధికారుల కృషి చేయాలని వారు కోరారు.జిల్లా కలెక్టర్ ను వ్యవసాయ శాఖ అధికారులను కలుస్తామని వారు తెలిపారు నష్టపరిహారం ఇవ్వకపోతే నష్టపోయిన రైతులను కలుపుకొని ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రవణమ్మ, నాయకులు అరవింద్ ప్రదీప్ బాధిత రైతులు పాల్గొన్నారు.

# పుట్లంపల్లి చెరువు సుందరీకరణకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి శంకుస్థాపన





కడప సిటీ, మేజర్‌న్యూస్: కడప 15వ డివిజన్లో గల పుట్లంపల్లి చెరువు సుందరీకరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి గారు మరియు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్లంపల్లి చెరువు సుందరీ కరణకు గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా సుందరీ కారణ నోచుకోవడం లేదని వారు తెలిపా రు. చెరువులో వ్యక్తపదార్థాలు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధి కారులను ఆదేశించారు చెరువులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని వారు తెలిపారు సుందరీ కరణ పూర్తి అవుతే కడప నగర ప్రజలు చెరువు కట్టపై ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని వారన్నారు సుందరీకరణ లో భాగంగా స్వచ్ఛ కడప కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు త్వరలోనే చెరువు సుందరీకరణ పూర్తవుతుందన వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ దుగ్గిరెడ్డి, చెరువు కమిటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ రెడ్డి రాజారెడ్డి మరియు పాలకొండ దేవస్థాన చైర్మన్ రెడ్డయ్య యాదవ్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండ పోటీలో విజ్ డమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** : స్థానిక రైల్వేకోడూరు గాంధీనగర్ నందలి విజ్ డమ్ సీబీఎస్ఈ హై స్కూల్ విద్యార్థులు ఫిబ్రవరి నెల 1 మరియు 2 తేదీలలో కాకినాడ జే ఎన్ టి యు కె. ఎన్టీఆర్ మెమోరియల్ ఇండోర్ స్టేడియంలో స్టేట్ లెవెల్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో పాల్గొన్నారు. ఈ పోటీలలో విజ్ డమ్ సీబీఎస్ఈ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న కె.నిఖిల్ కుమార్ ,సిల్వర్ మెడల్ మరియు సి.శశాంక్ అభినయ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను విజ్ డమ్ విద్యాసంస్థల చైర్మన్ డా. టి. ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి. మదన్ మోహన్ , ప్రిన్సిపల్ టి. ప్రియాంక , వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె.మౌల,సుప్రియ అభినందించారు.

## ఉలవ పంట కాల్చడంపై పోలీసులకు ఫిర్యాదు



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ వీరబల్లి... మండలం లోని మట్టి తొగటపల్లికి చెందిన దేవ రింట వెంకట మల్లికార్జున రెండు ఎకరాల ముకు చెందిన ఉలవ పంటను అదే గ్రామానికి చెందిన వెంకటేష్‌అనేవ్యక్తికాల్చి నష్టపరిచారని శుక్రవారం పోలీ సులకు ఫిర్యాదు. చేశారు. తొగ టపల్లెకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి గురువారం జీవాలు తోలుకొని మేపుకోవడానికి రాగా ఉలవ పంట పీకి వేయడంతో అతడిని మందలించడం జరిగింది అని చెప్పారు. అప్పుడే తనపై దాడి కూడా జరిగిందన్నారు. అది మనసులో పెట్టుకుని వెంకటేసు సాయంత్రం నూర్పిడికి సిద్ధం చేసిన ఉలవ పంటను అగ్గిపెట్టడంతో పూర్తిగా కాలిపోయింది అని ఫిర్యాదులో పేర్కొన్న రు. ఉలవ పంట నూర్పిడి జరిగే ఉంటే నమ్మకం 30 వేల వరకు ఆదాయం వచ్చేదని తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు. బాధితుడు వెంకట మల్లికార్జున ఫిర్యాదు మేరకు సీఐ వరప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి కాలిన ఉలవబంటను పరిశీలించారు. తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ బత్యాల కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన కూటమి నాయకులు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి లు శుక్రవారం తిరుపతి లోని శ్రీ కన్వెన్షన్ హాల్ నందు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయలు ఆహ్వానం మేరకు వారి కుమార్తె మాధురి, ప్రతిక్ నిశ్చితార్థ వేడుకకు హాజరై,వారినిఆశీర్వదించారు. కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నాయుకులు పోతురాజు నవీన్, టీడీపీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, రైల్వే కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్యపార్టీనాయకులుకార్యకర్తలుఅభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## మిట్స్ ఎస్ఏసీ ఆధ్వర్యంలో కోడింగ్ క్లబ్ ప్రారంభం






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ) వారి ఆధ్వర్యంలో కోడింగ్ క్లబ్ ను శుక్రవారం ప్రారంభించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కోడింగ్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వారి విద్యా వృత్తి అవకాశాలను విస్తృతం చేస్తూ,ప్రతి రంగంలోనూ వారి నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా చేయడానికి ఈ క్లబ్ కృషిచేస్తుందన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో కోడింగ్ పరిజ్ఞానం యొక్క కీలక పాత్రఎంతైనా ఉందన్నారు.కోడింగ్ పరిజ్ఞానం అనేది ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్,డేటా సైన్స్ అంతకు మించిన రంగాలలో విజయానికి అవసరమైన ఆవిష్కరణ, సమస్య–పరిష్కార క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాల పునాదిగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమాలు అకడమిక్ నాలెడ్జ్ రియల్–వరల్డ్ అప్లికేషన్‌ల మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయన్నారు. విశ్లేషణాత్మక ఆలోచన అనేది కారణం–మరియు–ప్రభావ సంబంధాలను గుర్తించే సామర్థ్యం, నమూనాలను గుర్తించడానికి మరియు పరిష్కారాలను కనుగొనడానికి వాస్తవాలు డేటాను ఉపయోగించడం చాలా అవసరమ న్నారు.కోడింగ్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కోమల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నేషనల్ లెవెల్ లో జరిగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లాంటి ఆవిష్కరణ మరియు ఆచరణాత్మక సమస్య–పరిష్కార సంస్కృతిని పెంపొందించడానికి కోడింగ్ క్లబ్ మంచి ప్లాటిఫార్మ్ లా ఉపయోగపడుతుందని,ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్నిసద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్‌కల్పనా,కోడింగ్‌క్లబ్‌కోఆర్డినేటర్‌డాక్టర్ కోమల, రెడ్డి హేమంత,కో–ఆర్డినేటర్,స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెలివాడ బ్రతుకులలో వెన్నెల జ్యోతి రమా బాయి అంబేడ్కర్



**కేవి పల్లె మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణం స్థానిక లక్ష్మీ పురం నందు శుక్రవారం మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ సతీమణి త్యాగశీలి ఆదర్శమూర్తి మాత రమా బాయి అంబేడ్కర్ 127వ జయంతి సందర్భంగా స్థానిక మహిళలు రమాబాయీ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో – కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ రమా బాయి ఒక నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించి భారత దేశానికి రాజ్యాంగం రూపంలో అంబేడ్కర్‌ని మన కందిం చారని మహనీయులు చేసిన త్యాగాలను మనం ఎల్లవేళలా స్మరిస్తూనే ఉంటూ జ్ఞానం అనే దీపాన్ని వెలిగించాలని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతో స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నారంటే అది బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన పోరాటం వారు సాధించిన హక్కుల ద్వారానే అని ఎవరిని అడిగిన చెబుతారు కాని బాబాసాహెబ్ అంబేడ్కర్‌అంత గొప్పగా చదువుకోవడానికి అన్ని పోరాటాలు చేయడానికి పూర్తిగా సహకరించిన తన సతీమణి " మాత రమాబాయి "ని మాత్రం ఈ సమాజం గుర్తించక పోవడం బాధాకరం ఆమె చిన్న వయసులోనే కుటుంబ భారాన్నంతా తన నెత్తినేసుకోని బాబాసాహెబ్ అంబేడ్కర్‌కి పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన ధీర వనిత ఒక పక్క తన కడుపున పుట్టిన బిడ్డలకు సరైన ఆహారం లేక జబ్బున పడిన బిడ్డలకు ఆసుపత్రులలో చూపించుకొనే శక్తి లేక చని పోతున్న అలాంటి పరిస్థితులలో కూడా బాబా సాహెబ్ ను ఇబ్బంది పెట్టకుండా సహకరించిన గొప్ప త్యాగశీలి"మాత రమాబాయి అంబేడ్కర్ " ఆ కాలంలోనే కుటుంబ భారమునంత మోస్తూ తన సంతానాన్ని జీవితాన్ని సర్వసాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి అని ఆమె త్యాగం సహనం మరువనిది ఆ మహా తల్లి జయంతి ఘనంగా నిర్వహించుకోని వారి సేవలను త్యాగాలను స్మరించుకుందామని తెలి పారు కార్యక్రమం మాలమహానాడు రాయల సీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, సి.ఆర్. డి.ఎస్.అధ్యక్షులు కె. గటప్ప, మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్, కుశల్ కుమార్, లక్ష్మీ, చెంగమ్మ, రత్నమ్మ, సరస్వతి, స్వాతి, యల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మా కళాశాలకు గర్వకారణం

కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ రాజు



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలంలో ఎస్‌బివిడి సభా కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ రాజు అధ్యక్షతన పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలాజీ రాజు మాట్లాడుతూ పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ద్వారా అధ్యక్షులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఎంతోమంది విభిన్న ప్రతిభావంతులకు సహాయ సహకారాలు అందిస్తూ అదేవిధంగా పేదవారికి సహాయం అందిస్తూ ముందుకు వెళ్తున్న సుబ్బనరసారెడ్డి గత నెల జనవరి 25న హైదరాబాద్ లోని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ , డాక్టర్ రేట్ ఇచ్చిన సందర్భంగా సన్మానించడం జరిగింది. సుబ్బ నరసారెడ్డి మన కళాశాల విద్యార్థి కావడం మన కళాశాకు ఎంతో గర్వకారణం అని విద్యార్థులు అందరూ కూడా సేవా మార్గంలో ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సన్మాన గ్రహీత డాక్టర్ మల్లు సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ సమాజం నీకు ఏం చేసింది అనడం కంటే సమాజం కోసం నువ్వు ఏం చేశావు అని తెలుసుకోవాలని పుట్టిన ఊరికి కళాశాలకు మనం మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్‌కి అధ్యాపక బృందానికి కృతజ్ఞత తెలిపారు. ఈకార్యక్రమము నందు కళాశాల అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, నరసయ్య, ఉపాధ్యక్షులు వాహిద్, కోశాధికారి నరసింహులు,బాలాజీ సభ్యులు శ్రీనివాసులు,సంఘ వాలంటీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం చంద్రబాబు

– ఏపీ మైనార్టీల వ్యవహారాల శాఖ సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని ఏపీ మైనార్టీల వ్యవహారాల శాఖ సలహాదారుడు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన అన్నమయ్య జిల్లా మదనపల్లెకి విచ్చేశారు.ముందుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో మైనార్టీల స్థితిగతులను,ఇక్కడ పరిస్థితులను అంచనా వేయడానికి ఏపీ ప్రభుత్వం తనను నియమించిందని,ఇందులో భాగంగానే జిల్లాల పర్యటన చేపట్టినట్లు ఆయన తెలిపారు.ముస్లింల సంక్షేమం,అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ముస్లిం మైనార్టీలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యతనిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమేన్నారు.అనంతరం ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి,మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ అన్నారు.గతంలో శాసనమండలి చైర్మనుగా ఆయనపనితీరురాజ్యాంగం గర్వించే విధంగా ఉందన్నారు.ఆయన సమర్థతను గుర్తించి సీఎం చంద్రబాబు మైనార్టీ వ్యవహారాల సలహాదారు బాధ్యతను షరీఫ్‌అప్పగించడంగర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో యువనాయకులు జునైద్ అక్బరీ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,టిడిపి మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,కోళ్లబైలు పంచాయతీ టిడిపి ఇంఛార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పీలేరు ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో విచారణ



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా జిల్లా, పీలేరు ఆయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ఏపీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ బ్రహ్మాజీ విచారణ చేపట్టారు. ఈ విచారణకు పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చేసిన ఫిర్యాదే కారణమైంది. ఇటీవల స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, పాఠశాలలో విద్యార్థినులకు కోడిగుడ్లు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని, జిల్లా కన్వీనర్ బ్రహ్మాజీ శుక్రవారం పాఠ శాలను సందర్శించి, పరిస్థితులను పరిశీలించారు. విచారణలో, కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం వల్ల విద్యార్థినులకు కోడిగుడ్లు అందకపోవడం తేలింది. దీనిపై కన్వీనర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, కాంట్రాక్టర్‌ను వెంటనే మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, పాఠశాలలో విద్యార్థిను లకు అందుతున్న భోజన ప్రమాణాలు, హాస్టల్ వసతులు, తరగతి గదుల నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాలను సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్య, వసతి, భోజనం తదితర విషయాల్లో ఏవైనా లోపాలు ఉంటే వాటిని తక్షణమే సరిచేసుకోవాల్సిందిగా పాఠశాల యాజ మాన్యానికి సూచనలు ఇచ్చారు. తన విచారణ అనంతరం కన్వీనర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ" పాఠశాల నిర్వహణ, విద్యార్థినులకుఅందుతున్న సదుపాయాలు తృప్తికరంగా ఉన్నప్పటికీ, కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాడు. ఈవిషయాన్నిముందుగానే తెలియజేయాల్సింది, కానీ ప్రిన్సిపల్ లోకేశ్వరి ఈ సమస్యను ముందుగా ఎందుకు తెలియజేయలేదో అర్థం కావడం లేదు" అని ప్రిన్సిపల్‌ను మందలించారు. కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్‌ను తక్షణమే మార్చాలనిస్పష్టంగాఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లోకేశ్వరి, బోధన, బోధనేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 3వ అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ప్రవీణ్ కుమార్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట 3వ అదనపు జిల్లా జడ్జిగా శుక్రవారం ప్రవీణ్ కుమార్ రాజంపేట కోర్టులో బాధ్యతలు చేపట్టిన తర్వాత బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాసరుద్దిన్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్‌లో ఆయనను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితమైన సత్వర న్యాయం కక్షి దారులకు అందించడమే న్యాయమూర్తులుగా తమ ప్రథమ కర్తవ్యమని శ్రీ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గురుప్రతప్. రమణ. వెంకట సుబ్బయ్య.. రమేష్.సుబ్బరాజు .నారాయణ. ఆనంద్. సురేంద్ర. శ్రీను. రేష్‌సుదర్శన్.శ్రీ సులోచన..శ్రీమతి శోభ..ఆశాలత.. ప్రభాకర్..శివ..భరత్. తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎం.ఏ.షరీఫ్‌ని కలిసిన బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం ఏపీ మైనార్టీ వ్యవహారాల శాఖ సలహాదారు,మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్ శుక్రవారం మదనపల్లెకి విచ్చేశారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఎం.ఏ.షరీఫ్ ని టిడిపి క్రిస్టియన్ మైనార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి జాన్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో శాసనమండలి చైర్మనుగా ఎం.ఏ. షరీఫ్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు .ముస్లిం మైనార్టీలకు ఆయన మూలస్థంభం లాంటి వారిని కొనియాడారు. ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ మైనార్టీల వ్యవ హారాల సలహాదారుగా కీలక బాధ్యతలు అప్పగించార న్నారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ గొప్ప పాలనాదక్షులని కితాబునిచ్చారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని బండారువారి పల్లి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బారెడ్డి తమ్ముడు ఎంపీటీసీ విమలమ్మ, ఆనంద రెడ్డిల గృహప్రవేశ కార్యక్రమానికి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఇం దులో భాగంగా పూజల పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్ర మానికి విచ్చేసిన నాయకులు,కార్యకర్తలకు కాసేపు మాట్లాడారు. అదేవిధంగామండలంలోజరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని,వైసీపి నాయకులు కార్యకర్తలకు అండగాఉంటామనిస్పష్టంచేశారు. అధికారపార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని వెల్లడించారు

## బీజేపీ బి.కొత్తకోట మండలాధ్యక్షుడిగా మేడా ముకుంద బాబు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మేడా ముకుంద బాబుని ఏకగ్రీవంగా శుక్రవారంమండల కోర్ కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల ఏఆర్ఓ మరియు సీనియర్ నాయకులు గోరంట్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ ప్రశాంత్ అబ్జర్వరుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడంలో భాగంగా నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. బి.కొత్తకోట మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ముకుంద బాబుకు శుభాకాంక్షలు తెలియజేసి,పార్టీ బలోపేతాను కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలో సీనియర్ నాయకులు శీలం రంగారెడ్డి,రాజారెడ్డి,సాయి ప్రసాద్,రవీంద్ర,సుబ్బన్న,బాబా సాహెబ్, మురళి, మంజునాథ రెడ్డి,నాగరాజు,కార్తీక్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు

### గడువు ఫిబ్రవరి12 వరకు పెంపు: కార్యనిర్వాహన అధికారి బిసి కార్పొరేషన్,అన్నమయ్య జిల్లా జయసింహా



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహా , మరియు రైల్వే కోడూరు ఎండిఓ నాగార్జున తెలిపారు.

## రసాభా సంగ సాగిన మండల సమావేశం



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండ మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సమావేశం ఎంపీపీ సుధా మధుర అధ్యక్షతన నిర్వహించారు మండల సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ సెక్రెటరీ మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు గ్రామాలలో అధికారులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని సర్పంచులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఆగ్రహించారు బడ్జెట్ ఉన్న ఉన్నప్పటికీ బిల్లులు ఎందుకు చెల్లించలేదని చేసిన పనులకే కదా అడుగుతున్నది ఎంపీపీ సుధా మాదిరి అధికారులను సమావేశంలో అడిగారు మిగిలిన మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల గురించి వేసవి కాలంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి అధికారులు వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ నాయక్ పంచాయతీ సెక్రెటరీ సర్పంచులుఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గుంటూరులోని పట్టభద్రులు ఎమ్మెల్సీ నామినేషన్లో పాల్గొన్న కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి






**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కృష్ణ ,గుంటూరు జిల్లాల సమావేశంలో ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు, మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత నడుమన నామినేషన్ కార్యక్రమం,ఉమ్మడి కృష్ణ ,గుంటూరు జిల్లాల లోని బాపట్ల నియోజకవర్గ పట్టుబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలిసి గుంటూరు నందు ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజా నామినేషన్ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## ఉపాధిలో కుక్కరాజుపల్లి ఆదర్శవంతం



కుక్కరాజుపల్లి చైత్ర సహాయకుడు చంద్రశేఖర్ రెడ్డి

**తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కుక్క రాజు పల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు వేగవంతంగా జరిగి 115.58 ర్యాంక్‌తో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. కుక్క రాజు పల్లి పంచాయతీ క్షేత్ర సహాయకుడు బి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధి హామీ పనులకు గాను అధికారులు 7785 మంది పని దినాలు టార్గెట్ ఇవ్వగా ఆయన 8998 మందికి ఉపాధి హామీ పనులు కల్పించి టార్గెట్ కు అదనంగా 1213 మంది కూలీలకు పలు రకాల పనులను కల్పించి గ్రామంలో వలస కూలీలు లేని గ్రామంగా నిలపడంపై అధికారులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. పంచాయతీలోని ప్రతి గడపకు తిరిగి ఉపాధిలో గడ్డి పెంపకం, సిరికల్చర్, ఇంకుడు గుంతలు,ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలో మొక్కలు పెంపకం లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రతి ఒక్కరూ కుక్క రాజు పల్లె పంచాయతీని ఉపాధిలో ఆదర్శంగా తీసుకుంటే గ్రామాలు సస్యశ్యామలమై వలస కూలీల సమస్య తీరినట్లే.

## గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు



చక్రాయపేట,మేజర్‌న్యూస్: రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి హుండీలు లెక్కించగా రూ17, 00,750 నగదు, 000.4మిల్లీ గ్రాముల బంగారు, కేజీల వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.30,0,65లు భక్తులు సమర్పిం చారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ భారతి, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ , మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, సిబ్బంది, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మారేళ్లమడక వీఆర్వో మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పెంపు

### కడప బిసి కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహ

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహ ఒక ప్రకటనలో వెల్లడించారని కావున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి రాముడు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి:తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ల్యాబ్ ను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ హరిని అడిగి మలేరియా, డెంగ్యూ కేసులు గురించి వివరాలు అడిగి తెలిదుకోవడం జరిగినది. తాళ్లపల్లెలో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త జ్యోతి ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

## శ్వాసకోశ వ్యాధి గ్రస్తులకు అందుబాటులో ఆక్సిజన్



వేంపల్లె, మేజర్‌న్యూస్:స్థానిక పులివెందుల రోడ్డులోని కందుల కాంప్లెక్స్ వెనుక వ్యైపు శ్వాసకోశ వ్యాధి గ్రస్తులకు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నట్లు ఎస్ కెబి ఏజెన్సీ నిర్వాహకుడు కమాల్ బాష తెలిపారు. గతంలో శ్వాసకోశ వ్యాధి గ్రస్తుల వారు ఆక్సిజన్ అవసరం అయితే దూర ప్రాంతాలైనా కడప, ప్ర, పులివెందుల ప్రాంతాలకు వెళ్లి ఆక్సిజన్ ను తెచ్చుకొనే వారు. అయితే ప్రస్తుతం దూర ప్రాంతాలకు వెళ్లకుండా వేంపల్లెలోనే ప్రజలకు అందుబాటులో ఆక్సిజన్ ఏజెన్సీని ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ కావాల్సిన శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇంకా దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఎస్ కెబి ఏజెన్సీని సంప్రదిస్తే ఇంటికే ఆక్సిజన్ ను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అవకాశాన్ని శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆక్సిజన్ కావాల్సిన వారు 9100301832 కు ఫోన్ చేయాలని ఏజెన్సీ నిర్వాహకుడు కమాల్ బాష తెలిపారు.

## గడువు పొడిగించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: బీసీ కార్పొరేషన్ కింద బ్రాహ్మణ కార్పొరేషన్ సబ్సిడీ పథకాలకు దరఖాస్తు చేయడానికి ఆఖరి తేదీ తొలగించడం పట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి సవితకు కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాదరావు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 7వ తేదీ దరఖాస్తు చేయడానికి ఆఖరి తేదీ కాగా జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి గారికి సమస్యను తెలియజేయడంతో ఈనెల 12వ తేదీ వరకు పొడిగిస్తున్న ట్లు ఉత్తర్వులు జారీ చేశారు అదేవిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ కింద యూనిట్ల సంఖ్యను కూడా మంత్రి దయతో పరిశీలించి యూనిట్ల సంఖ్యను పెంచాలని ప్రసాదరావు కోరారు.

## నేటి నుంచి జిల్లా రచయితల మహాసభలు



కడప సిటి, మేజర్‌న్యూస్: నగరంలోని ఐఎంఏ హాలులో 8వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శని, 9వ తేదీ ఆదివారం రెండు రోజుల పాటు వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రచయితల మహాసభలు నిర్వహిస్తున్నామని ఆ సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐఎంఏ హాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో ముఖ్య అతిథిగా తెలుగు భాష అభిమాని, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆత్మీయ అతిథిగా ప్రసిద్ధి చలన చిత్ర నటులు శివకృష్ణ పాల్గొంటారని తెలిపారు. ఇందులో సభ అధ్యక్షులుగా ఉపకులపతి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాదుకు చెందిన ఆచార్య వెలిదండ నిత్యానంద రావు పాల్గొంటారని చెప్పారు. అంతే కాకుండా విశిష్టఅతిథిగా విశ్రాంత ఆచార్యులు శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం అనంతపురంకు చెందిన ఆచార్య శలాక రఘునాథ శర్మ పాల్గొంటారని, ఇందులో ప్రధాన సందేశం కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత రాచ పాలెం చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొంటా రని తెలిపారు కావున రాయల సీమలోని కవులు, సాహితీ వేత్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో డాక్టర్ పుత్తా బాలి రెడ్డి,పుత్తా పుల్లారెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటే శ్వరా చారి,భూత పురి గోపాల కృష్ణ,చింత కుంట శివారెడ్డి,జీవి ప్రసాద్, రెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## చేతులకు సంకెళ్లు, కాళ్ళకు గొలుసులు వేయడం సిగ్గు చేటు..

### ప్రధాన మంత్రి,విదేశాంగ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,



వేంపల్లె, మేజర్‌న్యూస్: అమెరికాలో చట్ట విరుద్ధంగా ప్రవేశించిన, నివసిస్తున్న 104 మంది భారతీయులను తిరిగి భారత్‌కు పంపేందుకు అమెరికా అధికారులు వ్యవహరించిన తీరు గర్హనీయం అమానుషం, అనాగరికం, ఆక్షేపణీయమని తులసి రెడ్డి పేర్కొన్నారు. చేతులకు సంకెళ్లు వేసి,కాళ్ళకు గొలుసులు కట్టి సైనిక రవాణా విమానంలో పశువుల కంటే హీనంగా 104 మందిని 24 గంటల సుదీర్ఘ ప్రయాణం తరువాత అమృతసర్ విమానాశ్రయంలో 5వ తేదీన వదిలి వెళ్లారు. ఇందులో 19 మంది మహిళలు, 13మంది చిన్నారులు వున్నారు. వీరు ఉగ్రవాదులు కాదాని బ్రతుకుతెరువు కోసం,ఎజెంట్ల మోసానికి బలియై వున్న సామాన్యులనీ వారిని మర్యాద పూర్వకంగా తిరిగి పంపించాలి గానీ పశువులకంటే హీనంగా చూడడం దారుణమాన్నారు. ఈ చర్య అమెరికా దురహంకారానికి మచ్చు తునక లాంటిదని దీనిమీద భారత ప్రభుత్వం నుండి కనీస నిరసన కూడా లేకపోవడం ఆశ్చర్య కరమన్నారు. కొలంబియా,బ్రెజిల్,మెక్సికో లాంటి చిన్న దేశాలు కూడా తమ నిరసనను తెలియజేశాయి మెక్సికో ప్రభుత్వం తమ విమానాలు పంపి తమ వారిని గౌరవ ప్రదంగా తీసుకువచ్చింది. మన దేశం కూడా మన విమానాలు పంపి మనవారిని గౌరవ ప్రదంగా తీసుకు వచ్చి ఉంటే బాగుండేదని కేంద్రం ఆ అలా చేయలేదనీ మండిపడ్డారు కనీస నిరసన కూడా తెలపలేదన్నారు.పిరికిపందల్లాగా వ్యవరిస్తున్నారనీ మహోన్నత చరిత్ర కలిగిన భారత దేశానికి,భారత జాతికి ఇది అవమానకరం, అప్రతిష్ట, అగౌరవం అన్నారు. ఇంకా17940 మందిని పంపించబోతున్నారు. మన విమానాలు పంపి కనీసం వారినైనా గౌరవ ప్రదంగా తీసుకురావాలన్నారు ప్రధాన మంత్రి మోడీ తన అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాలనీ విదేశాంగ మంత్రి జై శంకర్ కు,ప్రధాన మంత్రి మోడీ కి ఒక్క క్షణం కూడా ఆ పదవులలో వుండే అర్హత లేదు.వెంటనే వారు రాజీనామా చేయాలన్నారు.

## వి.కొత్తపల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల, మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక వి. కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు వేముల మండల ఎలక్ట్రికల్ ఏఈ సి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తపల్లి పరిధిలో పూర్తిగా అన్ని పీడర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును,కావున కొత్తపల్లి పరిధిలోని రైతులు ప్రజలు వినియోగ దారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 12వ తేది వరకు సబ్సిడీ రుణాలకు గడువు పెంపు

### ఎంపిడిఓ కుళాయమ్మ



వేంపల్లె, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు పెంచినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను అర్హులైన అందరికి అందించాలనే ఉద్దేశంతో 7 వ తేది నుండి 12వ తేది వరకు గడువు పెంచినట్లు చెప్పారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి యూనిట్ల స్థాపనకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వేంపల్లె మండలానికి నిరుద్యోగులు ఉపాధి యూనిట్లు ఏర్పాటు కోసం 127 యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. వాటిలో మైనార్టీకి 70, ఎస్సీ కు 19, బిసికి 27, ఈడబ్యు ఎస్ కు 4,కాపు(బలిజ) 7 యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. లబ్ధిదారులకు ఎస్ బిఐ, హెచ్ డిఎఫ్ సి, కెనారా, యూనియన్, గ్రామీణ బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలను అందిస్తారని చెప్పారు.

# పరిసర ప్రాంతాల్లో శుభ్రత పాటించాలి

**సిజనల్ వ్యాధుల పట్ల అవగాహన**



వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎప్ప టికప్పుడు శుభ్రత పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సి ల్యాబ్ ని తనిఖీ చేశా రు. అలాగే మలేరియా, డెంగ్యూ కేసులు నమోదుపై టెక్నీషియన్ తో ఆరాతీ సారు. తాళ్లపల్లి గ్రామంలో ఇంటింటా ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టారు. మలేరి యా, డెంగ్యూ వంటి సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి మూడుసార్లు ల్యాబ్ కు అంద జేయాలని ఆదేశించారు. మలేరియా నిర్దారణ అయితే వెంటనే చికిత్స అందిం చాలన్నారు. ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

# వరికుంట్ల విచారణ ఆర్.సి.యం చర్చికి మంచినీటి బోరు ఏర్పాటు



కాశినాయన, మేజర్‌న్యూస్: కడప మేత్రాసనం బిషప్ తండ్రీ గారి అసిస్సు లతో వరికుంట్ల ఆర్ సీ యం విచారణ కేంద్రం నందు నూతనంగా త్రాగు నీటి బోరు నుఏర్పాటు చేయడం,జరిగిందని విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కే జయరాజు తెలిపారు. కడప మేత్రాసనం బిషప్ తండ్రీ గారుశ్రీ శ్రీ శ్రీ గాలిబాలి గారి అసి స్సులతో విచారణ కేంద్రం నందు వరికుంట్ల లో త్రాగు నీటి ప్లాంట్ పునరుద్దరణ కొరకు వేసిన బోర్ ను ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామ. ప్రజలు యువతీ యువకులు విశేషం ఏమంటే ఎన్నో ఏండ్లు గా విశారణ కేంద్రం లేక అవస్థలు పడుతున్నారని గుర్తించి మెత్రాసనం వరికుంట్ల విశారణ కు చేసిన వాటర్ సౌకర్యం కల్పించడం ఎంతో సంతోష కరమైన విషయ మని స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన చూస్తే ఎంతో ప్రతిష్టాత్మకంగా విశారణను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించిన కడప మెత్రాసనము బిషప్ తండ్రీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని విశారణగురువులు ఉపదేషులు విచారణ కమిటి ఉపదేసులు కథోలిక క్రైస్తవులు విశ్వాసులు ప్రజలు పేర్కొంటున్నారు.బోరు వేయించి చర్చ్ నిర్మాణం తో పాటు ప్రహరీ గోడ పలు మౌలిక వసతులు కల్పించి ఆదుకోవాలని పలువురు మేధావులు సంఘాల పెద్దలు విశ్వసులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఇంకను విచారణ అభివృద్ధి కోసం మేత్రాణులు సహాయం చేయగలరని విచారణ క్రైస్తవులు విశ్వాసులు కమిటీ సభ్యులు ఎదురుచూస్తూ ఉన్నారు

# వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉచిత నైపుణ్య శిక్షణ

కడప సిటీ మేజర్ న్యూస్ : సింజెంటా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు గ్రామీణ యువతీ యువకులకు వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలలో ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మరియు సింజెంటా ఫౌండేషన్ ఇండియా ప్రతినిధులు ఎన్.సుబ్బరామిరెడ్డి, మరియు ఈ.సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ శిక్షణ సమయంలో నూతన వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ వ్యాపారాలు, వ్యవసాయ లోన్లు, వ్యక్తిత్వ వికాసము, వ్యవసాయ సాంకేతికత, ప్రకృతి ఆధారిత వ్యవసాయం, టెక్నాలజీ మీద నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ సమ యంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కలదు. ఈ శిక్షణకు అర్హులు 18 నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలి. టెన్త్ క్లాస్ పాస్ అయి ఉండాలి వ్యవ సాయం మీద ఆసక్తి కలిగిన యువత శిక్షణకు అర్హులని వారు ఒక ప్రకటనలో తెలిపారు మరిన్ని వివరాలకు జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మా శిక్షణ సంస్థలో సంప్రదించగలరు మరిన్ని వివరాలకు 9063082227,9666582622 సంప్రదించాలని వారు కోరారు.

# వీర మహిళల పై అనుచిత వ్యాఖ్యలు తగదు

**జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్**



వేంపల్లి, మేజర్‌న్యూస్: జనంలోకి జనసేన పార్టీ కార్యక్రమం లో బాగంగా శుక్రవారం తమ అధినా యకుడు,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజ కవర్గంలో సభలో పాల్గొ న్నారు.ఇందులో బాగంగా స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పై వాస్తవాలు మాట్లాడిన ఉమ్మడి కడప జిల్లా టి.సుండుపల్లి మండల జనసేన పార్టీ వీర మహిళ రెడ్డి రాణి వాస్తవాలు మాట్లాడినందుకు స్థానిక మండల అధ్యక్షులు రామ స్వామి రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు గురించి జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ స్పందిస్తూ రామస్వామి రెడ్డి వీర మహిళ రెడ్డి రాణికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. వీర మహిళల పై ఇంకోసారి నోటి కొచ్చినట్లు మాట్లాడితే జనసేన పార్టీ చట్ట పరమైన చర్యలు అధిష్టానం తీసుకుంటుందని దాసరి రవిశంకర్ హెచ్చ రించారు. భవిష్యత్తు ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని సూచిం చారు. ఈ సమావేశంలో వేంపల్లి మండల జనసేన పార్టీ యువ నాయకులు నాగమల్లికార్జున, మహబూబ్‌బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పెంపు

లింగాల మేజర్ న్యూస్: ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను ఫిబ్రవరి 7 వరకు లాస్ట్ అని ప్రకటించారు. కానీ అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి ఫిబ్రవరి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహ అన్నారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియో గించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వీరాంజనేయులు,ఏపీవో, గంగరాజు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవిలపై అవగాహన పెంపొందించుకోవాలి

**జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ సి.గాయత్రీ భాయి**




ఖాజీపేట మేజర్ న్యూస్ : డిజిటల్ లావాదేవీలు మరియు ఆర్థిక అక్షరాస్యత పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని హై స్కూల్ హెడ్ మాస్టర్ సి.గాయత్రీ భాయి పిలుపునిచ్చారు . హై స్కూల్ నందు రిజర్వ్ బ్యాంకు వారి సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు , మీరు మీ కుటుంబ సబ్యులు ,రైతులు, పొదుపు సంఘాల మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఫోన్లలో వ్యక్తిగత సమాచారాలు ఓటీపీలు షేర్ చేయరాదని, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు రిటైర్డ్ కెనరాబ్యాంకు సీనియర్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ లావాదేవీలు పొదుపు నిర్వహణ డిజిటల్ లావాదేవీలు మొబైల్స్ కొచ్చే లింకు పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కెనరాబ్యాంక్ ఎఫ్.యల్.సి.సి.వీరప్రసాదు ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, తోటి మిత్రులకు తెలియజేయాలని సూచించారు . హెడ్స్ సంస్థ. కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ ,బ్యాంకు లావాదేవీల గురించి మా హెడ్స్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అర్బన్ ప్రాంతాల్లో సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఈ అవగాహన విరివిగా ఏర్పాటు చేస్తున్నాం సదస్సులను ప్రజలు ఉపయోగించుకొవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కె .ఎస్ .రూరల్ మీడియా కళాజాత బృందం కళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,అధ్యాపకులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల అనుకూలంగా కూటమి ప్రభుత్వం పనితీరు

**ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాం**

**టిడిపి సీనియర్ నేత మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి**




పులివెందుల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల ఆకాంక్షల అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కొంతమంది వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథ కాల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లా డడం సరికాదు అని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ వైకాపా పార్టీ చనిపోయిన పార్టీని బతికించేందుకు కోసమే తాపత్రయ పడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు మాత్రమే అయిందని,సూపర్ సిక్స్ పథకాలపై కారు కూతలు కూయడం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానుకుంటే రాజకీయ మనుగడా ఉంటుందని, సూపర్ సిక్స్ పథకాలు హామీ నెరవేర్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఇప్పటికే , గ్యాస్ పథకాన్ని అమల్లోకి తెచ్చా, 4000 రూపాయలు పెన్షన్ ఇస్తున్నాం, ఉగాదికి మహిళలకు ఫ్రీ బస్సు పథకం మరియు జూన్లో తల్లికి వందనం ఇచ్చేందుకు ప్రభుత్వం రెడీగా ఉందని,మరి కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో పథకాలన్నీ ప్రజలకు అందించేందుకు సిద్ధంగా చంద్రబాబునాయుడు ఉన్నారని, టిడిపి సీనియర్ నేత మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

**ఎంపీడీఓ విర కిశోర్**



చాపాడు మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాల దరఖాస్తు గడువు ఈ నెల 12వ తేది వరకు పెంచుతు న్నట్లు బీసీ కార్పొరేషన్ జిల్లా కార్యనిర్వహణ ఆధికారి జయసింహా తెలిపారని చాపాడు ఎంపీడీవో వీర కిషోర్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు అనంతరం ఎంపీడీవో మాట్లాడు తూ ప్రభుత్వం అర్హులందరికీ రుణా లు అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టు కుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు అధ్యక్షతన శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు 1నుంచి 19 సం. వయస్సు గల వారికి ఆల్బెండజోల్ మాత్రలను అందజేయాలని సూచించారు ఈ మాత్రల వలన పిల్లల్లో రక్తహీనత బుద్ధిమాంద్యం వంటి సమస్యలను నివారిం చవచ్చునని చదువు పట్ల ఏకాగ్రతను పెంపొందించవచ్చునన్నారు మండల వైద్య నిపుణులు విద్యాశాఖ అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యార్థులందరికీ మాత్రలను వేయాలని సూచించారు పిల్లలకు వయస్సుకు తగ్గట్టుగా ఇచ్చే డోసులపై టీచర్లకు అవగాహన కల్పించాలన్నారు భోజనం తర్వాతే మాత్రలను వేయాలన్నారు అనంతరం స్కూల్ రిపోర్ట్స్ పాంప్లెట్స్, పోస్టర్లను అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అట్లూరు ఎంపీడీవో భాస్కర్ బాబు, ఎంఈఓ విలియం రాజు, డాక్టర్ హమీదా బేగం, డాక్టర్ ఎస్ మాధురి, సిహెచ్ఓ మురళీకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ బి సుబ్రహ్మణ్యం, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 8 ఫిబ్రవరి 2025

# జలజీవన్ మిషన్ ద్వారా మదనపల్లె వాసుల దాహార్తిని తీరుస్తాం



- రూ.3250 కోట్లతో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి డిపిఆర్ రూపకల్పన
- నియోజకవర్గం అభివృద్ధిని మరోస్థాయికి తీసుకెళ్తాం
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం నుంచి కుప్పం వరకు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కారం చేసే విధంగా జలజీవన్ మిషన్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.3250 కోట్లతో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి మంజూరు చేయడం జరిగిందని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రకటించారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే డిపిఆర్ కు టెండర్లు పిలవనున్నారని స్పష్టం చేశారు.తద్వారా మదనపల్లె నియోజకవర్గంలో అన్ని హ్యాబిటేషన్లలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.నియోజకవర్గంలో 640 హ్యాబిటేషన్ల నందు ప్రతి హాబిటేషన్ కు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు,పైప్ లైన్ ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందిస్తామని తెలిపారు.రామసముద్రం మండలానికి చెందిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రియాజ్ ప్రావీణ్యంతో ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో రాష్ట్ర ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందన్నారు. 2060 సంవత్సరం వరకు ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా అందించవచ్చున న్నారు.నేటి ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.అదేవిధంగా మదనపల్లిని జిల్లా కేంద్రంగా చేయాలనే పూర్తి బాధ్యతతో తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పక్ష పార్టీ ఉర్దూ స్కూల్స్ రద్దు చేస్తున్నారని చేస్తున్న విమర్శలలో వాస్తవం లేదన్నారు. అన్ని స్కూల్స్ యధావిధిగా కొనసాగించ డంతోపాటు మోడల్‌స్కూల్స్‌గాఅభివృద్ధిచేస్తామని పేర్కొన్నారు. అలాగే మదనపల్లి పట్టణంలో ఆటోనగర్ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తామని చెప్పారు.ముఖ్యంగా పుంగనూరు రోడ్డు వాల్మీకి సర్కిల్ నుంచి డిఎస్పి బంగ్లా వరకు ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానికి 100 అడుగుల రోడ్డుగా మార్చనున్నట్లు స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ప్రభుత్వము మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని గుర్తు చేశారు.మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించ డానికిగాను 300 కోట్లతో కేంద్రం ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేసింద న్నారు.గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రతిపక్ష ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ధ్వజ మెత్తారు.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని దీంతో అభివృద్ధికి నిధులు కొరత సమస్యగా మారిందని పేర్కొన్నారు. మదనపల్లె నందు శత సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ బీటీ కళాశాలను యూనివర్సిటీ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు నాణ్యత లోపంతో ఉన్నాయని దీనివల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లె ప్రమాదం పొంచి ఉందని చెప్పారు.మదనపల్లి పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయడం కోసం చిప్పిలి,గుట్టకిందపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల తూములు నిర్మాణ పనులు పూర్తి చేసి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.త్వరలోనే మదనపల్లికి ముఖ్యమంత్రిని తీసుకువచ్చి నియో జకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా అన్నమయ్య,చిత్తూరు జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించడం పట్ల హర్షం ప్రకటిం చారు.కేంద్రంలోడబల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలోటిడిపి నాయకులు ఆర్.జె. వెంకటేష్, యర్ర బెల్లి వెంకటరమణారెడ్డి,నాగూర్ వలి,రాట కొండ మధుబాబు,షంషీర్, కమలామర్రి కృష్ణ, మల్లికార్జున నాయుడుబెల్లెరెడ్డిప్రసాద్, వేమయ్య, బిల్డర్ రామ కృష్ణ, విద్యాసాగర్ జెసిబి మధు సూదన్ రెడ్డి, మహేష్, గురునాథ్‌యాదవ్,కలకడ వేణు గోపాల్, నవీన్ చౌదరి,సూదిళ్ల సుధాకర్,జివి నాయుడు, ఖాసిం,నాదెళ్ల శివ,పొదల నరసింహులు, దుబ్బిగాళ్ల భాస్కర్,నాగమణితోపాటు పలువురు పాల్గొన్నారు.